REGISTERED NO. M. 1287.

23.8.17

CHECKED 1962

[illegible]

[illegible]

రిజష్టరునంబరు ఎమ్. 1287.

శ్రీ

# ఆంధ్రసేవ.

అను

విద్యావిషయప్రధానమగు

మాసపత్రిక.

ప్రతిమాసాదిని వెలువడును.

శ్రీలనొసంగు సత్కళలశేషము నాంధ్రమునందుఁ జెల్వుఁగాఁ
జాలినయట్టి ప్రౌఢ లనిశంబు శ్రమంపడి జూడఁజేయఁ దాఁ
దేలిన పత్రికాంగన యిదే చను దెంచెడు నిప్డు ధాత్రియై
శీలముగల్గు నాంధ్రులకు సేవయొనర్పఁగ నాంధ్రసేవనాన్.

ఇది

శ్రీరాజా రావు వేంకట కుమార మహీపతి
సూర్యరాట్ప్రభువరేణ్యుని రాజధానియగు
శ్రీమత్పిఠికాపురమున

నున్న

అద్దంకి మాధవశాస్త్రిగారి యాధిపత్యమున
శ్రీవిద్వజ్జనమనోరంజనీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడి ప్రకటింపఁబడును.

1917.

కాపీరైటు.

సంవత్సరమునకుఁ జందా రు 3-0-0 లు.
మూఁడురూపాయలు మాత్రము.

# విషయసూచిక.


1. స్వవిషయము.
2. గ్రంథస్వీకారము.
3. శాస్త్రాంశములు. (Scienee Notes) — మ. రా. రా. శ్రీ పాలగుమ్మి సాంబమూర్తిగారు బి. ఏ. ఎల్. టి. రాజమండ్రి.
4. చమత్కారశ్లోకములు.
5. గృహనిర్మాణవస్తువులు—మ. రా. రా. శ్రీ హలుండి వేంకటరమణయ్యగారు బి. ఏ. బి. సి. ఇ. కోయంబత్తూరువ్యవసాయకళాశాల.
6. కృతజ్ఞత.
7. వ్యవసాయము—ఒకవ్యవసాయశాస్త్రజ్ఞుడు.
8. వసుచరిత్రవిమర్శనము—మ. రా. రా. శ్రీ దంతుర్తి సుబ్బారాయశాస్త్రిలవారు, పెద్దాపురమున మిషనుమహాపాఠశాలలో సంస్కృతాధ్యాపకులు.
9. చంద్రగ్రహణము.
10. జలోత్పాతము.

# కృతజ్ఞతాపూర్వకనమస్కారములు.

ఇప్పుడు ప్రకటింపఁబడుచున్న యీయాంధ్రసేవవంటి విద్యావిషయప్రధానపత్రికల యావశ్యకత కిప్పటియాంధ్రమండలముయొక్క మహోత్సాహమే కారణముగావున నాంధ్రమండలికిఁ గృతజ్ఞతఁ బత్రికాముఖమునఁ జూపుచున్నాము. ఒత్తుడు గలిగించితిమని విసవుఁజూపక పనులనుండి తెలిపిచేసికొని వెట్టిసేవయని తిట్టక సంతోషపూర్వకముగ నాంధ్రులయందలి యనురాగమున వ్యవధిలేనికాలములయందు వ్రాసి వాత్సల్యమున నీపత్రికకు వ్యాసములొసంగినవారి కీప్రకటనమున మివులఁ గృతజ్ఞతఁ జూపుచున్నాము. ఈపత్రికయొక్క పురోభివృద్ధి విద్వన్మణులిఁక నాంధ్రమున నంపెడువ్యాసముల నాశ్రయించియుండుఁగావున నిఁక వ్యాసములనంపెడు మహనీయులయెడఁ గృతజ్ఞతగలిగియుందుము. తమదర్శనముకూడ దుర్లభమగునన్ని యితరకార్యములవలనఁ దెలిపితేకపోయినను నదృష్టవశంబున వ్యాసకారుల యాలస్యము లేదుగావున ద్వితీయవిఘ్నము కాకుండవలయునని యితరవ్యవహారచింతలవలని యంతరాయములు గలిగినను గణియింపక యెట్టులో కష్టమున నేకగ్రామస్థులమను పట్టుదలతోఁ బనిచేయించి పత్రిక నచ్చొత్తింపించిన ముద్రణాధికారులకుఁ గృతజ్ఞత దెలుపుచున్నారము. వారు సుధీంద్రులగుటచేత నింతనిర్దుష్టముగ నచ్చువేయింపఁగలిగితి. అవ్యవధికాలమున వ్రాయుటవలన గలిగిన గ్రంథకర్తలపొరపాటులకును విలేఖకుల తొందరలచేత గలిగిన యపభ్రంశములకును ముద్రణమునందలి దోషలేశంబులకును ముద్రణాధికారులాలస్యముగా సంచిక నచ్చువేయుటవలనగలిగిన యాలస్యదోషమునకును మేము మూలకారణమగుటవలన వానివిషయమున నాంధ్రులు క్షమగలిగియుండవలయునని కోరుచున్నారము. క్షమాన్వితులైనయాంధ్రులకుఁ గృతజ్ఞుల మయ్యెదము. పత్రికకు నిలపాటుగలుగువఱకు వైయాతంకములవలన సంచిక లించుకయాలస్యముగ బయలువెడలినను పత్రికాధిపునికి మాయయొనర్చునుద్దేశము నారోపింపవలదు. సంవత్సరమునకు నొసంగఁబడుచందా పన్నెండు సంచికలవఱకు నిలచును. పన్నెండుసంచికలు చేరిన వెనుకగాని తిరుగ చందా వసూలుచేయఁబడదు. ఇఁకముందాలస్యముగ సంచిక లెప్పుడేని బయలువెడలునెడ మన్నించెడు శాంతచిత్తులయెడఁ గృతజ్ఞతఁ జూపెదము, ఆంధ్రభాష యభివృద్ధినొందునటుల నీపత్రికాప్రకటనమున కనుజ్ఞయిడిన దొరతనమువారి యుత్కృష్టతకుఁ గృతజ్ఞులము. సుజనులెల్లరు దోషంబులఁ బాటింపక గుణంబుల గ్రహియింపవలయును.

అద్దంకి మాధవశాస్త్రి,
ఆంధ్రసేవాపత్రికాపతి.

శ్రీ

విద్యావిషయప్రధానమగు '<u>నాంధ్రసేవ</u>' యనుపత్రిక జ్ఞానప్రబోధకముగ నాంధ్రమునఁ బ్రతిమాసమున నెనుబదిపుటలకు లోనుగ నఱువదిపుటలకుఁ బైనఁ బ్రచురింపఁబడుచున్నది. ఇందు వ్యాసముల వ్రాయువారు తఱచుగ నాంగ్లేయసంస్కృతాంధ్రములయందుఁ బ్రవీణులుగ నుందురు. ఈవ్యాసములు మహాపురుషులచరిత్రములు రాజ్యాంగనిర్మాణము మున్నగువానిఁగుఱించియు, నాధునికశాస్త్రములఁ గూర్చియు. భాషావిషయమునఁ గావ్యములు మొదలగువానిఁ గూరిచియుఁ బండితపామర జనరంజకముగ వ్రాయఁబడును. జ్ఞానప్రబోధకముగఁ గూడ వ్రాయఁబడుటచేతఁ !జదువరులించుక శ్రమపడినయెడల విశేషఫలంబు హస్తగతముఁ జేసికొందురు. ఈపత్రికఁ జదువఁజదువఁ జదువరుల కానంద మతిశయముగఁ గూర్చునటులఁ గూర్పఁబడును. అపూర్వములును, నముద్రితములును, హృద్యపద్యాత్మకములు నగు సంస్కృతాంధ్రప్రబంధములు గూడ లభించిన నిందుఁ బ్రకటింపఁబడును.

విద్యాభోజు లగుప్రభువరేణ్యు లెల్లరు దీనికి రాజపోషకులుగ నుండఁ బ్రార్థితులు. దీనివలన జ్ఞానము వడయఁగోరువారును, దీనియందలి విషయముల నాంధ్రమండలమున వ్యాపింపఁజేయఁ దలఁచువారును, దీనిఁ బోషింపఁదలఁచు నితరులును దీనికి శాశ్వతముగఁ జందాదారులుగ నుండవలయునని విన్నవించికొనుచున్నారము. విద్వన్మణులు వ్యాసముల నంపుదురేనిఁ గృతజ్ఞతాపూర్వకముగ నందికొని యిందులసభ్యుల యనుమతివడసినయెడల నిందావ్యాసములు ప్రకటింపఁబడును. అటుల వీలులేనియెడలఁ గృతజ్ఞతతో వ్యాసముల నంపెడువారికిఁ దిరుగ వానినంపెదము, ఆంధ్రులెల్లరు నీపత్రికకు బహువిధములఁ దోడ్పడఁగోరెదము.

ఈపత్రికకుఁ జందా సంవత్సరమునకు (12 సంచికలకు) తపాలాఖర్చులుగాక } రు 3—0—0 లు మాత్రము.

విడిగఁ బ్రతిసంచికకు (తపాలాఖర్చులుగాక) రు 0-6-0 లు.

ప్రస్తుతము కొలఁదిప్రతులే ప్రచురింపఁబడుటచేత వలయువారు శీఘ్రముగ

'అద్దంకి మాధవశాస్త్రిగారు,
'ఆంధ్రసేవా' పత్రికాధిపతి,
పిఠాపురము, గోదావరిజిల్లా'

అని వ్రాయవలయును.

రిజిష్టరు నంబరు 1287.

శ్రీ

# ఆంధ్రసేవ

మాసపత్రిక.

ప్రతిమాసాదిని వెలువడును.

ప్రథమ వర్షము. | ఆగష్టు 1917. | సంచిక 2.

శ్లో॥ వితరతిగురుఃప్రాజ్ఞే విద్యాం యథైవతథాజడే
నచఖలుతయోర్జ్ఞానే శక్తిం కరోత్యపహంతివా
భవతిచ తయోర్భూయాన్భేదః ఫలంప్రతితద్యథా
ప్రభవతి శుచిర్బింబగ్రాహే మణిర్నమృదాదయః.

(ఉత్తరరామచరితనాటకము.)

## శ్రీమదాంధ్రసేవాపత్రికావిషయము.

ఆంధ్రభాషాభిజ్ఞులారా!

మీ రాంధ్రభాషాభివృద్ధికొఱకు మాపత్రికవిషయమునఁ జూపెడునాదరణంబున కెంతయుఁ గృతజ్ఞులము. మీయాదృతివలనఁ గలిగినయుత్సాహంబున నుప్పొంగినదేహంబుతోడ నిదె ద్వితీయసంచిక మీచెంతకు వచ్చుచున్నది. తొలుత నంపినసంచిక వీక్షించిన చదువరు కొందఱు విషయములు సుబోధగ్రాహ్యములు గావని తలఁ

చుచున్నటులఁ దెలియవచ్చెడిని. పలువు రారీతిఁ దలఁపకపోయినను
తెలుపువారైనఁ గొంతవఱకైన నటు లాలోచించి భయంపడుచున్న
వారని యూహించి సులభపద్ధతి వ్రాయవలయునని వినయపూర్వక
ముగ వ్యాసకర్తలకు విన్నవించికొనుచున్నారము. ఈపత్రికయం దభి
మానము గలవారిలో సమర్థులగువా రిం దేమైన నింకను గొంత
లుండినఁ దెలిపిన యెడల నాయభిప్రాయములఁ దెలిపినందులకు వారికిఁ
గృతజ్ఞులమై వీలగునన్ని విషయములందును సవరించికొనఁ బ్రయత్నిం
చెదము. అయిన నీవిషయమునఁ గొన్నిసంగతుల మనవియొనర్చెద
మావిన్నపము శాంతచిత్తులరై చదువరులు గ్రహియింపవలయు నని
ప్రార్థించుచున్నాము.

ఎవ్వియో వ్యాసములఁ గొన్నిటి సంపాదించి సంచిక కాకృతిఁ
గల్పించి దాని సంపుటయే పత్రికాధిపతి పని యనియు నేవిషయము
లో కనుపించినవి గైకొని వానిపైఁ జేతికివచ్చినటుల నెద్దియేని వ్రా
యుట వ్యాసములు వ్రాయువారిపని యనియు, హాస్యరసప్రధానము
లై నవ్వుపుట్టించునంతటివిషయములు గాని కాలక్షేపార్థము తిలకించు
టకుఁ దగినసమాచారములు గాని కలవా యని నెమకుచు నానంద
సమయమునఁ బుటల నిటునటు దిరగవైచి యచ్చటచ్చట మచ్చున
కు రెండురెండుపంక్తులపై వీక్షణములఁ బరపి మనంబునకు ననుకూల
ము కాకపోవునప్పు డవలకుఁ ద్రోయుట చదువరులపని యనియు నూ
హించుట కివి తాత్కాలికజ్ఞానము నొసంగుచు నాధునికవార్తలమా
త్రము తెలుపు పత్రికలు కావు. ఇందలివిషయములు గట్టిశిక్ష గలిగి
పలువిధము లగుశ్రమలనోర్చి నేర్వదగినవిద్యలయందలియంశములు.
ఇయ్యవి స్వయముగ నేర్చికొనుట ప్రతివానికి దుర్లభము. ఇన్నివిధము
లవిషయములఁ దెల్పుట కొక్కరితరము గాదు. ఉన్నతపాఠశాలలందు

జదివియుండినను ప్రతివిద్యార్థికి నిన్నివిషయములు తెలుపఁబడవు. ప్రతి
సంవత్సరమున కెంతయో ధన మొసంగినఁగాని యలవడనివీవిద్యలు.
వీనినెల్లఁ దేలికమాటలతోఁ జెప్పుటకు వీలులేదు. అటులఁ జెప్పిన
నందలిపటుత్వము చెడును. ఇందుల కొకయుపమానముఁ జూడుఁడు.
పాలు జీర్ణముకావని నీరు పోయుదురా? జీర్ణము చేసికొననేరనివారు
స్వల్పముగ గ్రహియించి యవి యరిగినవెనుక తిరుగ మిగిలినవి గొ
నవలె. ఇటులె దొరకినవెల్ల గ్రహియింపవలయు. పలుమారు త్రా
వుటకు బద్ధకము గలవారలై యొక్కసారి త్రావినయెడలఁ బాలొం
టఁబట్టక యజీర్ణరోగము పుట్టునందువలనఁ బాలన భయముపొడము.
పలుమారు త్రావుట కష్టమని కొంతత్రావి మిగిలినవి దోచిన బల
ముకూడ తీసికొనినపదార్థముంబట్టియే యుండును. అటులనే యీప
త్రికావిషయముల శాస్త్రరీతిగ నేర్వ శ్రమగలవారై యీవిద్యలయం
దసహ్యముఁ గనఁబరచుచున్నారని యెంచియే సాధ్యమైనంతశాస్త్ర
కర్కశత తగ్గించి తెలియునటుల వ్యాసముల వ్రాయించుచుంటిమి.
ఎంతతగ్గించినను తగ్గుబాటున కొకకొంత మితి గలదుగదా. క్షీరము
లు జీర్ణముకానిచో జలంబు కలుపవచ్చును గాని పాలయాకృతి చె
డునంతటిజలము కలుపవచ్చునా? ఏల కలుపరాదనినఁ దీసికొన్నపదా
ర్థము గ్రహీతయొక్క తత్వముంబట్టి వానికిఁ బుష్టి గలిగించును. అ
టులనే యీవిద్యలుకూడ కేవలముగఁ గూరగాయలబేరపుమాటలవ
లెఁ దేలికగాఁ జెప్పుట దుష్కరము. చెప్పినను నిష్ప్రయోజనము.
అటు లెవ్వరేనియుఁ దెలుపఁగడఁగి వ్యాసములు వ్రాసినను గ్రంథముల
బ్రచురించినను నయ్యవి నిర్మలజ్ఞానాభివృద్ధికి ముఖ్యములగుపదార్థము
లక్షయమునకుఁ గారణభూతము లగుటవలన మనోవైశద్యమునకుఁ
దగినపుష్టి గలిగింపనేరవు. ఆంధ్రసేవయం దుండువ్యాసములఁ జదువు

× యందును తెలియనగును. ఇప్పటిమనవారు విద్యావిషయముల

టకీరలు స్వల్పశ్రమంబున కూర్చిన నఖండజ్ఞానము వడయుదురు. అందుల కంగీకరింపలేని మీకు దీనిఁ జదువుటవలనఁ గొంతజ్ఞానము గలుగనేరదు. ఇంకొకవిశేషము గలదు. చదువువారికి సులభముగ వ్రాయవలయునని మాహితులు చెప్పిరని వ్రాయుటచేతఁ జదువువారు తల బ్రద్దలుచేసికొన్నను తెలియనివిషయముల వ్రాయించితిమని వారు తెలిపిరని భ్రాంతిఁ జెందవలదు. దృష్టి యక్షరంబులపై నట్టె ప్రసరింపఁజేయునంతలోఁ దెలిసినసంగతులవలెఁ జదువరులకు విషయములు తెలియకున్న వారు వ్యాసములఁ జదువరని మాకుఁ దెలియఁ జేయుటగా నూహింపనగు. అందువలన నట్టిచదువరులకుఁ దెల్పికొనునది యేమనినఁ దెలిసినయంశమే తెలిపినఁగాని చదివినతోడనే ప్రతివానికి నేవిషయము పూర్ణముగఁ దెలియదనియుఁ దెలియనివిషయములఁ దెలుపునపుడు మమ్మాటుల నతిసులభముగఁ దెలియుసంగతుల వ్రాయలేదే యని తప్పుగొనుట వారికి లాభకారి గాదనియు నటులఁ దప్పు పట్టిన మాచేయునది లేదనియు వారికిఁ దెలియనివిషయములఁ దెలుపుటకై వారికిఁ దెలిసినవిషయముల నడుమనడుమఁ దెలుపుచుంటిమనియు నందువలనఁ దెలిసినవిషయముమాత్రము చదివి తెలియనిచోటికి వచ్చి తెలియనివిషయముల వ్రాసితిమని వాని విడచుట న్యాయ్యము గాదనియుఁ దెలిపికొనుచున్నారము.

కొందఱు చదువరులు మనోహరము లగుభాగములుమాత్రము గమనించి తెలిసికొనఁదగినవిషయములఁ జదువ భయపడుచున్నారు. అట్టిభీతికిఁ గారణ మచ్చటచ్చట నొకకొన్ని వాక్యములు కష్టముగ నున్నటుల వారికి గోచరించుటవలననైన యెడల నట్టిభయ మనవసరము. మిగుల జ్ఞానము నొసంగుఘనవ్యాసములకుఁ దొలుత వాని కనుకూలముగ వ్రాయఁబడుగంభీరోపోద్ఘాతములకు భయపడి తరువాత తరు

వాత సులభముగఁ దెలియవచ్చువాక్యజాలముల విడుచుట తగవుకాదు. అంతియే కాక వ్యాసములయం దచ్చటచ్చటఁ గానవచ్చుగూఢార్థసూచకము లగువాక్యములఁ గాంచి వెనువెంటనే వానియర్థం బెల్ల తేటతెల్లముఁ జేయువ్యాసభాగంబుల విడుచుటయు లాభకారి గాదు. ఆమూలాగ్రముగఁ జదువకున్న నిందలివిషయములు పూర్తిగఁ దెలియవు. ఇయ్యవి పూర్తిగఁ దెలియకున్న నిఁకముందు తెలుపఁబోవు సంగతులు గ్రహింపఁ గష్టమగును. కావున నామూలాగ్రముగఁ జదువఁ జదువరులఁ బ్రార్థించెదము. ఈవిన్నప మెల్ల నిందలివిషయములన్నియుఁ దెలియనివారికే. ఇందుఁ గలసంగతులు సవిస్తరముగ నెఱింగినవారుకూడ మొదటినుండి తుదవఱకుఁ జదివి యందలిలోటుపాటులఁ దెలియఁజేసిన ముందట్టిలోటులు రాకుండుటకు యత్నించెదము. అటులఁ జదివినచోఁ దమకు గోచరమగులోటులు దొరలకుండఁ దారు వ్యాసంబులు వ్రాయించి పంపుటకుఁగూడ వారి కవకాశము కలుగును. అటు లొనర్చినఁ బత్రిక మిగుల వృద్ధిఁ జెందఁగలదు. ఇందనేకవిషయములు ముచ్చటింపఁబడుటచేత ననేకుల కనేకవ్యాసములు దెలియకున్నను చదువరులలోఁ బ్రతివానికి నథమపక్షము రెండుమూడభిమానవ్యాసము లుండకమానవు. మిగిలినవి స్వల్పశ్రమకోర్చిన విశేషజ్ఞానము నొడఁగూర్చునవిగా నుండును. వసుచరిత్రవిమర్శనము మాత్రము సవిమర్శముగఁ జదువువిద్వాంసులును, వ్యవసాయముమాత్రము వీక్షణహలాగ్రములఁ గృషిచేయుకర్షకులును గ్రహంబులమాత్రము పరిగణించుజ్యోతిష్కులును, చెన్నపట్టనవిలాసముమాత్రము తిలకించుచరిత్రకారులును, శాస్త్రాంశములచర్చకు నాయితపడునాధునికశాస్త్రవిచక్షణులును, శిల్పంబునందలిచమత్కారము పరిశీలించు శిల్పులును, జలాపాతంబు నేత్రపర్వంబుగ నీక్షించుప్రేక్షకులును,

తజ్ఞతయందు బుద్ధిఁ బ్రసరింపఁజేయుజ్ఞానులునుఁ దమతమయిచ్ఛవచ్చి నవిషయమే గ్రహియించి యూరకొనవలదు. విషయసూచికావలోకనమాత్రమున మరలు జితేంద్రియులును, బత్రికానామోచ్చారణమునఁ దృప్తివహించు ముముక్షువులును విడచిన విడతురుగాక తక్కినవారెల్లఁ దమయభిమానవ్యాసము లేకాక తదితరములఁగూడ సమగ్రముగఁ జదివి యందలియర్థము పూర్ణముగ గ్రహియించి పత్రికాధిపతియాశయము సఫలముఁజేతురుగాత. ఆంధ్రభాషాభిజ్ఞు లగుమీరెల్లరు నీపత్రికాభివృద్ధికిఁ దోడ్పాటుసేసి యాంధ్రమండలికి సంపూర్ణజ్ఞానము నొసంగి యుద్ధరింపఁ బ్రార్థితులు.

ఆంధ్రసేవ దినదినాభివృద్ధి గలిగి చిరకాలము విహితకృత్యముల నెఱవేర్చుఁగాత. ఆంధ్రసంఘము తత్కార్యనిర్వహణంబున మిగుల సౌఖ్యము నంది యుచ్చపదవి నందెడుఁగాత.

మంగళంమహత్ శ్రీ శ్రీ శ్రీ.

గ్రంథస్వీకారము:—(1) పిఠాపురోన్నతపాఠశాలా ప్రధానోపాధ్యాయులు, శ్రీరామకృష్ణపరమహంసాదిసద్గ్రంథరచనానిపుణులు, సరసవాగ్రమణులు నగు మా॥ శ్రీ॥ కూచినరసింహంపంతులుగా రభినవముగ రచియించిన "రూపలత" యనుతొమ్మిదంకములనాటకము చక్కఁగ ముద్రితమయి మాయాంధ్రసేవాకార్యస్థానమునకు వచ్చిన దానిని గృతజ్ఞతాపూర్వకముగ నందికొంటిమి.

ఈనాటిసాధారణనాటకములవలెఁ గాక యిందుఁ గథాకల్పనాకౌశలమును, పాత్రలయౌచిత్యమును మనోహరముగాఁ జూపఁబడి యున్నవి. ఈకవిచంద్రునికల్పనలు, నభిప్రాయంబు లొక్కొకయెడ "మర్చంటాఫ్ వెనిస్." (Merchant of venice) మున్నగు "షేక్స్పియర్" మహాకవినాటకములఁ దలఁపునకుఁ దెచ్చుచున్నవి. చూడుడు:—

గీ. "ప్రభువు నన్నుంచుకొనెఁ బ్రాణ ♦ పదము గా న
టంచు గర్వింప కోసి బో ♦ మ్మా! యిఁకెన్ని
నాళ్ళు నీభోగ! మాకొమ్మ ♦ నాది యైన,
గోడ నొకమూల నీవు వ్రే ♦ లాడుచుందు !"
క. అని నిన్నుఁ జులకఁ జేసితి
నని నాపై నలిఁగి, వీడి ♦ యన్యునిహస్తం
బునకుం జని పగసాధిం
పను నన్నీకారయందు ♦ బంధించితివే ?

(రూ. చతుర్థాంకము.)

Imogin ... ... Go, bid my woman
Search for a jewel that too casually
Hath left mine arm; it was thy master's; shrew me,
... ... ... ... ... "I kissed it;
I hope it be not gone to tell my lord
That I kiss aught but he."

Cymbeline II. 3

మఱియు

'ఋజుమార్గవర్తి గాఁ ♦ డీశుండనుటకంటె
లేఁ డతం డనుటయే ♦ లెస్సనుమ్మ'
(రూ. తృతీయాంకము.)

యనునది

"It were better to have no opinion of God at all then such an opinion as is unworthy of Him."

అను బేకన్ (Lord Bacon)ప్రభువారివాక్యము తలఁపునకుఁ దెచ్చుచున్నది. ఇందలిపాత్రములసంభాషణములు స్వాభావికములై యొప్పుచున్నవి. ఈనాటకమునందలిపాత్రము లన్యోన్యసంభాషణములవలనఁ గల్పితములనఁజెల్లక నిజముగ జగన్నాటకమునందలిపాత్రముల స్ఫురణమునకుఁ దెచ్చును. అందులకుఁ దథ్యముగ నీకవిసత్తముఁడు జగన్నాటకమునఁ దనస్వభావోక్తులఁ బ్రజల కొసఁగునటులే తన స్వభావోక్తుల నీనాటకపాత్రముల కొసఁగి స్వీయోత్కృష్టభావ(Personal element) ప్రదర్శనమువలన నాటకమును జీవకళలఁ దేల్చియున్నాఁడు.

ప్రపంచము చక్కఁగఁ దెలిసినవిదానముగలవయసున వ్రాయఁబడినయీనాటకమునందలియభిప్రాయముల కింకను సాదృశ్యములు ప్రాచ్యులయు పాశ్చాత్యులయు సద్గ్రంథములయందుఁ గాననగును. దీనిపై విమర్శ వ్రాయఁదొడంగిన గ్రంథవిస్తరమగుననియు నటులొనర్చి గ్రంథముఁ జూచెడునభిలాషమునుండి విమర్శముఁజూచునటులఁ జేసి ప్రజల మఱల్చుట భావ్యము గాదనియు నెంచి యీనాటకమునందలికొన్నిపద్యములు సంభాషణవాక్యములును స్థాలీపులాకన్యాయముగ నీదిగువఁ జూపుచున్నాము—

గీ. ధర్మపరులకుఁ గష్టము ♦ లుప్పవనుట
కేని తార్కాణ; మాజన్మ ♦ మెన్నికష్ట

ములకు లోనైతి; నేఁటితో ♦ ముగియు సకల
బాధ లేఁ జోరఁబోయెడు ♦ ఖండనమున.

(రూ. అష్టమాంకము.)

సీ. భారంబుచేతను ♦ భారంబు తగ్గుట
కావడికుండలఁ ♦ గనినఁ దెలియు,
వేఁడి వేఁడిని గొట్టి ♦ వేయుట కామినీ
కాముకాశ్లేషసౌ ♦ ఖ్యములఁ దెలియు,
సీతుచే సీతు న ♦ శించుట చల్లని
పసుపు సున్నముఁ గూర్పఁ ♦ బయలుపడును,
చోరులచేఁ జోరు ♦ పోకాడుట తదంత
దేశమైత్రిని శాంతిఁ ♦ దెలియవచ్చు,
గీ. నివ్వియన్నియు నిజమైనఁ, ♦ బువ్వుఁబోఁడి
వలచి వలపించి యాడును ♦ ద్వాహమున, న
పారదుర్భరఘోరసం ♦ సారబాధ
సన్నగిల్లుట మాత్ర ♦ మాశ్చర్యమయ్యె?

(రూ. ప్రథమాంకము.)

గీ. బలిమి జీలుగుబెండ్లను ♦ జలధియందు
ముంచి వదలినఁ దేలి కా ♦ న్పించుపగిది,
నెంతగంభీరహృదయుని ♦ స్వాంతవికృతి
పాళియైనను గలలందు ♦ బయలుపడును.

(రూ. తృతీయాంకము.)

రూ—ల—నా కనూయరేమి? గురూత్తమా! కాత్యాయనిని మందలింపవలెను. మహా సందర్భప్రలాపములు వచ్చుచున్నవి.

కా—మహాత్మా! భగవత్తుల్యు లగుగురువుగారియెదుట నంతశ్శుద్ధిగాఁ బలుకవలెనుగాని యీసంగినంగిమాట లెందులకు? చిట్టిచిట్టిసిగ్గులు, కాని వినవలెననుకుతూహలములు. ఒకఁడైనను బహువచనప్రయోగములతోఁ బ్రసంగించుటలు, సపత్నీభయములు, నాచేత సవతులభయము లేదని తమప్రత్యుత్తరమును దెప్పించుకొనుటలు, లోపలఁ గొండంతసంతోషము, అయినను పైకి నన్ను మందలింపుఁడని తమ్ముఁ బ్రార్థించుటలు, ఇవన్నియు వలపును సూచించునా? వైరాగ్య

మును సూచించునా?

రా—(నవ్వుచు) అమ్మా! పోనిమ్మ. . పృథ్వీరూపునియెడల వలపును బరపురుషుల యెడల వైరాగ్యమును సూచించుచున్నవి. రూపలతా! కాత్యాయనిని నీవు దెప్పిపొడుచునవసరమును దూరముగా లేదు లే.

రూ-ల—అయైన నాకుఁ బరమసంతోషము.

(రూ. ద్వితీయాంకము.)

కాగితముల యెద్దడిగలయీదినములలో 150 పుటలుగలయీ నాటకమునకు రు 0-14-0 లుమాత్రమే ధరయుంచినందులకు నాంధ్రభాషాభిమానులు కృతజ్ఞులై గ్రంథకర్తకు వ్రాసి యీనాటకమును దెప్పించుకొని చదువనగునని మేము హెచ్చరించుచున్నాము.

# భూమండలతత్వవిచారణ.

పాఠకమహాశయులారా! ఈభూమండలము సృష్ట్యాదినుండియుఁ బైనీవివరింపఁబడినప్రకారము స్థలజలవాయ్వాత్మకమయి యనేకపృథ్వీభేదమయములగుపొరలు కలిగియే యుండెనా? లేక కాలమేమైన మార్పుల నీమండలమున నొనర్చెనా? యనుసంశ మింకఁ జర్చింపవలసియున్నది. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు సూర్యునిచుట్టు తిరుగుగోళములలోఁ గొన్నిఘనపదార్థ (Solid) మయములైనను శనిలోపలివలయము మున్నగు కేవలద్రవమయములు (Liquid) కొన్నియు, కేవలవాయు (Gas) మయములగుతోకచుక్కలు మున్నగునవి కొన్నియుఁ గలవని చెప్పుచున్నారు. దీనినిఁ బట్టి మనయీభూగోళముకూడ నొకప్పుడు కేవలద్రవమయముగనో వాయుమయముగనో యుండిన నుండవచ్చునని తోఁచుచున్నది. గణితశాస్త్ర మింతకన్న నెక్కుడునిశ్చయముగా నీభూమండలము మహాకాలమునకుఁ బూర్వము ద్రవమయమై యుండితీరవలెనని నుడువుచున్నది. దీనికిఁ గారణ మిది. ఏదేనియొకద్రవమయమైనబంతిని మనభూమి సూర్యునిచుట్టును తిరుగునంతవేగముతోఁ ద్రిప్పగలిగితిమేని యది కొంతకాలమునకు మనభూమికెట్టియాకృతిగలదో సరిగా నట్టియాకృతినే చెందును. ఇది గణితశాస్త్రసిద్ధము. దీనినిబట్టి గణితశాస్త్రజ్ఞు లట్లు చెప్పఁగలిగిరి. ఇఁక, ప్రకృతిశాస్త్ర మీవిషయమునుగూర్చి యిట్లు చెప్పుచున్నది. ఈభూమండలమునందత్యధికమగునుష్ణము గలదు. ఈయుష్ణము భూమిలోపలిభాగమునకుఁ బోనుబోను మిక్కిలి యెక్కువ యగుచుండును. దీనికిఁ

గారణము సూర్యకిరణప్రిసారము కాఁజాలదు. అట్లయ్యేనేని భూమిపై భాగమున వేడిమి యెక్కువగను లోనికి వెళ్లినకొలఁది తక్కువగ నుం డియుండవలెను. మఱి యేమనిన :—హిమపదార్థము లగునపుడును ద్రివపదార్థములు ఘనపదార్థము లగునపుడును, నుష్ణము బహిర్గతమ గుటయు వీనికి విలోమము లగుమార్పులు జరుగునపుడు (ఘన-ద్రవ-వాయు) ఉష్ణ మంతర్గతమగుటయుఁ బ్రికృతిసిద్ధము. కావునఁ బైని జెప్పఁబడినయుష్ణమునకుఁ గారణము తొలుత వాయురూపమైయుండిన యీభూమండలము క్రమక్రిమముగా ద్రివఘనరూపములఁ జెందుట యే యని ప్రికృతిశాస్త్రిసిద్ధాంతము.

## వా యు వి భా గ ము.

కావునఁ బై శాస్త్రితీ్రియమును బట్టి చూచిన నీభూమి మొద ట కేవలవాయుమయమై యుండినట్లు తోఁచకమానదు. ఇట్టివాయు వుయొక్కయణువులయుత్పీడనాశక్తివిశేషమువల్ల మధ్యభాగమందలి యణుసముదాయము కొన్నివేలసంవత్సరములకు ఘనీభవించెను. ఇట్లు ఘనీభవించుటలో బయలుదేరెడిదారుణమగునుష్ణమువలన, నాఘన పదార్థము ద్రివపదార్థముగా మారెను. వెన్నగాని, మైనముగాని, త గరముగాని తుద కినుముగూడ నుష్ణాధిక్యము కలిగించినద్రివముగా మారుట మనము ప్రతిదినమును జూచుచున్న విషయమే. ఈప్రికార ము రానురాను తొలుత వాయురూపముననున్న యనేకపదార్థములు పైనఁజెప్పఁబడినయుష్ణాతిరేకమునను, నుత్పీడనాతిరేకమునను వెనుకటి వాయురూపమున నిలువనేరక ద్రివరూపము నొందెను. ఇట్టియుష్ణము నకు నుత్పీడనమునకుఁ గూడ లొంగక వానివాయురూపములకు భంగ ములేక శాశ్వతవాయువు లనఁదగినమిగిలియున్ననత్రిజనిప్రాణవా యువులు పైనవ్రాసినప్రికారము మనసాధారణవాయువలు యిప్పటి

మనభూమి నావరించియున్నవి. కనుక పైమార్పులు జరిగినకాలమున నీభూమండలముయొక్క పైభాగమున నీవాయువును లోపలిభాగమున ద్రవరూపమైనయితరపదార్థములు నుండెను. అట్టియీగోళ మతిదారుణమగునుష్ణమును వెడలఁగ్రక్కుచు మహావేగముతో నతిశీతలప్రదేశములద్వారా సూర్యునిచుట్టు తిరుగుచుండ గణితశాస్త్రజ్ఞు లూహించురీతిని ప్రస్తుతాకారము దీనికిఁ గలిగినదన్నను, క్రమక్రమమున నీద్రవమయగోళముయొక్క పైభాగము తనవేడిమినిఁ గోల్పోయి చల్లఁబడి ఘనపదార్థమై పెంకువలె గట్టిపడినదన్నను, నేమి యాశ్చర్యము? ఇట్టి పెంకువలె గట్టిపడినపదార్థమే యిదివరలోఁ గట్టకడపటిపొరయని మనము వ్రాసిన నల్లరాయి, ఇట్లే కాలక్రమమున నితరములగుపొరలును బయలుదేరినవి.

## పర్వతములు, అగ్నిపర్వతములు.

చదువరులారా! ఉప్పునీటి నొకపాత్రలోఁ గాచి యుప్పు దానినుండిబయలుదేరునప్పుడు-జాగ్రతతోఁ గనిపెట్టుఁడు. అప్పు డేమి జరుగును? మొదట నావేడినీటిపై నొకచిన్నపెచ్చు కట్టును. అది క్రమముగాఁ బైభాగమునంతను వ్యాపించును. దానిలోఁ బిదపఁ గొంత ముక్క విరిగి నీటిలో మునిఁగిపోయి దానిస్థలమునకు మరియొకటి బయలుదేరి మిగిలినదానితోఁ గలియును. నీరు క్రమముగాఁ జల్లారునరికి యీపెచ్చుముక్కలు పెద్దవిపెద్దవియై యదివఱకు సమమట్టముగానున్ననీటిపైభాగములోఁ గొంతపై కుబుకుటయుఁ దటస్థించును. ఇందుమూలమున పలువిధములగుబీటలును వానిసందులనుండి వేడినీరు, నావిరియుఁ బైకెగయుటయుఁ గూడ మనము చూడఁగలము. పైన వివరింపఁబడినరీతిని క్రమక్రమముగాఁ జల్లఁబడుచువచ్చినభూమండలముయొక్కయవస్థయుఁగూడ నిట్టిదే. కాని దీనికి 10 నిమిషములుమా

త్రిము పట్టినది. దానికన్ననో యనేకలక్షలసంవత్సరములు పట్టినది. ఇట్లు పైకుబికినభాగములే పర్వతపంక్తులు. దీనిలోనుండి పైకెగయునావిరిమంటలే యగ్నిపర్వతములు.

## స్థలజలవిభాగములు.

ఈసమయమున జలము జలరూపమున నీగోళమం దుండఁగలదా? ఎన్నటికి నుండనేరదు. సమస్తములగులోహములను, రాళ్లను గూడఁ గరగింపఁగలయుష్ణాధిక్యముతో జలముండుట కవకాశ మెక్కడ? ఈజలమంతయు బాష్పరూపమున నీగోళమునావరించియున్న వాయువులో నిమిడియుండును. కాలక్రమమున భూమండలముయొక్క పైభాగము చల్లఁబడినకొలఁది నీరు నిలుచుట కవకాశముగలిగి పైనఁ జెప్పఁబడినబాష్పమించుమించుగా నంతయు నీరుగా మారి భూమిపైఁ బ్రవహించి పల్లపుప్రదేశములనెల్లఁ గప్పి నీటిమట్టముకన్న నెత్తగుప్రదేశమునే దృగ్గోచరములుగ నొనర్చినది. ఇట్లు దృగ్గోచరములైనభాగములనే పంచఖండములుగను ననేకదీవులుగను మనము వ్యవహరించుచుంటిమి. మిగిలినజలమయభాగమే యనేకమహాసముద్రములుగా వాడఁబడుచున్నది.

ఇట్లు జలమంతయు వర్షరూపమున భూమిపై నవతరింప ననేకమేఘమండలావృతంబై యుండినవాయుమండలము చాలవఱకు నిర్మలత్వమునొందుటయుఁ దన్మూలమున నితఃపూర్వ మంధకారబంధురంబైయున్నమనగోళమునకు సకలలోకోజ్జీవనదక్షంబు లగులోకబాంధవునికిరణపుంజంబులు ప్రసరించుటయుఁ గల్గును. ఇవ్విధమునఁ బరమేశ్వరుమహిమావిశేషమున నివాసయోగ్యముగా నొనర్పఁబడిన యీభూగోళమున ప్రథమమునఁ దరులతాగుల్మాదివివిధవృక్షజాతులును, పిదప మహాకాలమునకుఁ బశుపక్షిమృగాద్యనేకకోటిజంతు

సంతానములును, కట్టకడపట మఱికొన్ని వేలసంవత్సరములకు నట్టిజంతుకోటికెల్ల శిరోరత్న మనఁదగినమానవుఁడును సృజింపఁబడెను.

ఇట్లు తొలుదొలుత గాఢాంధకారభూయిష్ఠమై యనేకవేలకాలము మేఘముల కునికిపట్టయి కేవలవాయురూపంబగునీభూమండలము కాలక్రమమున స్థల, జల, వాయుభేదములం దనరి యనేకదేశద్వీపఖండములుగ విభజింపఁబడి యనేకకోటిజీవనదీప్రవాహములవలన ఫలవంతమై యసంఖ్యాకములగుజంతుజాలములకు నివాసయోగ్యమై సింహ, వ్యాఘ్ర, భల్లూకాదిక్రూరమృగసంచారమునకు మహారణ్యములును, నితరసాత్త్వికజంతువులకును మానవకోటికిని వసింపయోగ్యములుగ గ్రామ, పత్తనంబులును మనుజునిభోగసౌఖ్యముల కేమియుఁ గొఱఁతకాకుండ నతఁడు తనబుద్ధిబలమునఁ దగురీతి నుపకరణములుగా నొనర్పసాధ్యములగుదారుశిలాలోహములును గలిగి భగవంతుండగుపరమేశ్వరునియనిర్వాచ్యమహిమావిశేషములకెల్లఁ దావలంబై మానవులకుఁ దద్విశేషముల వేనోళ్ల నుద్ఘోషించుచున్నవి.

## సూర్యమండలము. (Solar system).

అట్టియీభూమండలము (భూగోళ మనివాడినమంచిది.) సూర్యునిచుట్టు తిరుగుగ్రహములలో నొకటి. నేటివఱకు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు కనిపెట్టినంతవఱకు నిట్టిగ్రహము లింక నేడు గలవు. అవి యెవ్వియనిన :—బుధుఁడు, శుక్రుఁడు, కుజుఁడు (అంగారకుఁడు) గురుఁడు, (బృహస్పతి) శని, యూరేనసు, నెప్ట్యూన్ అనునవి. వీనిలో నెల్లసూర్యునికత్యంతసమీపముననున్నది బుధుఁడు. అత్యంతదూరమునన్నున్నది నెప్ట్యూన్. మిగిలిన వీమధ్య నున్నవి. వీనిలోఁ గొన్నిటి కుపగ్రహములు (అనగా దీనిచుట్టు తిరుగుచున్నచిన్నగోళములు) కూడఁ గలవు.

<u>బుధుఁడు</u>—పైనఁ జెప్పినరీతి నీయన్నిగ్రహములలో సూర్యునికి మిక్కిలిసమీపముననున్నగ్రహము బుధుఁడు. ఇది మూడువేల మైళ్ళ వ్యాసము గలిగి సూర్యునకు 368 లక్షలమైళ్ళదూరమున నుండి యతనిచుట్టును 88 రోజులలోఁ దిరిగివచ్చుచిన్నగ్రహము. అంతసమీపములో నుండుటవల్ల నిది సూర్యాస్తమయమునకుఁ బూర్వమే యస్తమించుటయుఁ దూర్పుతెల్లవారినపిదపఁ గాని యుదయింపకపోవుటయుఁ గలుగుచుండుటవల్ల సాధారణముగా దృగ్గోచరము కానేరదు.

<u>శుక్రుఁడు</u>—ఇది సూర్యసామీప్యమును బట్టి రెండవగ్రహము. ఇది సుమారు 67 కోట్లమైళ్లదూరమున నుండి $224\frac{2}{3}$ దినములలో సూర్యునిచుట్టు తిరుగును. దీనివ్యాసము సుమారు 7760 మైళ్లు. దీనిపరిమాణమును మనభూగోళపరిమాణమును కొంచె మెచ్చుతక్కువగా నొకటియే. మిగిలినగోళములకన్న నిది చిన్నదైనను సూర్యునకును భూమికినిగూడ వానికంటె మిక్కిలిసమీపముననున్నందున పెద్దదిగను, కాంతివంతముగను, కనుపడుచుండును.

<u>భూమి</u>—మూడవది మనభూగోళము. దీనివ్యాసము 7209 మైళ్ళు. దీనికిని సూర్యునకును గలదూరము $9\frac{1}{2}$ కోట్లమైళ్లు. ఇది సూర్యునిచుట్టు నొకసారితిరిగివచ్చునరికి $365\frac{1}{4}$ దినములు పట్టును. దీనినే మన మొకసంవత్సరమని పిలుతుము. అనఁగాఁ బ్రతిదినమును సుమారు 15 లక్షలమైళ్ళమహావేగముతో నీభూమియు దీనియందువసించుమానమందరమును తిరుగుచున్నారము. ఈభూగోళమున కొకయుపగ్రహము గలదు. పగలెల్ల చండభానునికిరణసంహతిచేఁ బరితప్తమై ప్రాణావశిష్టమై యున్నజీవలోకమును దనశీతలకరప్రసారమున పునరుజ్జీవన మొనర్చి సుఖసుప్తులంజేసి వారికృతజ్ఞతకు బాత్రుఁడై కవీంద్రవర్ణనాపాత్రగల్భ్యమునకు ముఖ్యనిదానంబై విలసిల్లునిర్మలానం

దసంధాయి, చంద్రుఁడే యీయుపగ్రహము. ఈచంద్రుఁడు భూమికన్న మిక్కిలిచిన్నదియై సుమారు 2 లక్షలమైళ్లదూరమున నుండి 27$\frac{1}{8}$ దినములలో భూమిచుట్టు తిరుగును. దీనినే మన మొకమాసమందుము.

కుజుఁడు—ఇదియు నొకచిన్నగోళమే. దీనివ్యాసము నాలుగువేలమైళ్లుమాత్రమే. దీనికి సూర్యునకును 14 కోట్లమైళ్లదూరము గలదు. ఇది యొకసారి సూర్యునిచుట్టు ప్రదక్షిణ మొనర్చుటకు 637 దినములు పట్టును. దీనికిని దీనితరువాతిగ్రహమగుబహస్పతికిని గలమధ్యదూరము జ్యోతిశ్శాస్త్రప్రకార ముండవలసినదానికన్న రెంతు రెట్లున్నది. ఈయంతరాళమునఁ బెద్దగోళమేదియు లేదుగాని మిక్కిలి చిన్నచిన్నగోళములు మాత్రము నలువదిరెండువఱకుఁ గనిపెట్టఁబడినవి. వీనిని బట్టి కొందఱుజ్యోతిశ్శాస్త్రవేత్తలు మహాకాలమునకుఁ బూర్వ మీతావున నొకగొప్పగోళముండియుండవలెననియు నది ద్రవమయమైయుండుస్థితిలో నేదోయొకగొప్పయుపద్రవమువల్ల నదియనేకములగుచిన్నచిన్నశకలములుగా భేదింపఁబడి యవి కాలక్రమమున ఘనీభవించెననియుఁ దలఁచుచున్నారు.

బృహస్పతి—సూర్యునిచుట్టు తిరుగుగ్రహములలో నెల్ల నిదియే మిగులగొప్పది. దీనిమధ్యకొలత 87 వేలమైళ్లు. ఇది సూర్యునకు 49 కోట్లమైళ్ళమహద్దూరమున నుండును. ఇది సూర్యునిచుట్టు తిరుగుటకు మనలెక్కప్రకారము 12 సంవత్సరముల 52 దినములు పట్టును. ఈగ్రహమండలములోఁ గొన్నిభాగములు మహాకాలమునకుఁ బూర్వము భూమియుండినరీతి సదా మేఘావృతములై సూర్యకాంతి యననెట్టిదో యెఱుఁగకున్నవి. దీని ననుసరించి తిరుగునుపగ్రహములు మనచంద్రునివంటివి నాలుగు గలవు.

**శని**—పైదానికంటెఁ గూడ బహుదూరమున ననఁగా సు
మారు 20 కోట్లమైళ్ళలో నీగ్రహము గలదు. ఇది బృహస్పతికంటెఁ
జిన్నదియైనను నీభూగోళముకన్న 850 రెట్లు పెద్దది. నిముషమునకు
120 లక్షలమైళ్ళవంతున బ్రసరించుసూర్యకాంతి సూర్యునినుండి యీ
గోళమును జేరుటకు $1\frac{1}{4}$ గంటలు పట్టును. పాఠకోత్తములారా! దీనిని
బట్టి శనిసూర్యులకుఁ గల మహద్దూరమును తామే యోచించుకొం
దురు గాక! ఇది సూర్యునిచుట్టు నొక్కసారి తిరుగుటకు $29\frac{1}{2}$ సంవత్స
రములు కావలెను. ఈగ్రహమున కొకగొప్పవిశేషము. దీని నావ
రించి మూఁడువలయములు గలవు. వానిలో రెండుఘనపదార్థమయ
ములే గాని మూఁడవదిమాత్రము కేవల ద్రవపదార్థమయమే. ఈగ్ర
హమును, ఈవలయములను గూడ చుట్టితిరుగు నెనిమిదియుపగ్రహ
ములు గలవు.

**యూరేనసు**—శనిసూర్యుల కున్నదూరముకంటె రెట్టింపు
దూరమున నున్నయొకగోళము. ఇది భూమికన్న నెనుబదిరెట్లు పెద్దది.
ఈగ్రహము తననిరుపమానకక్ష్య నొక్కసారి పూర్తిఁజేయుట 84
సంవత్సరము లగును. ఇదివఱలో దీనియుపగ్రహములు నాలుగు కని
పెట్టఁబడినవి.

**నెప్ట్యూన్**—ఇదియే సూర్యమండలములోని కడపటిగ్రహ
ము. ఇది సూర్యునకు 285 కోట్లమైళ్లదూరమున నుండి మనమానప్ర
కారము 164 సంవత్సరముల కొక్కసారి సూర్యునిచుట్టు తిరుగును.

ఇన్నిగ్రహమండలములను తనయసామాన్యతేజఃపుంజవిశేష
మునఁ గాంతిమంతములుగా నొనర్చుచు లోకబాంధవుం డగుసూ
ర్యుఁడు వీనికెల్ల నడుమ నిల్చి వెలుంగుచుండును. ఈసూర్యమండల
మునఁజెప్పినగ్రహగోళములకన్న మిక్కిలి మహత్తరమైనది. పై

ఇది మనగోళమునకన్న 14 లక్షలరెట్లు పెద్దది. దీనితోఁ బోల్చిచూచిన మిఱిలినగోళము లన్నియుఁ జీమలును దోమలును గూడఁ గావు. ఇట్టిసుమారు 9 లక్షలమైళ్లవ్యాసముగల సూర్యమండలమును దీనికెటుజూచినను 285 కోట్లమైళ్ళదూరమువఱకు వ్యాపించియుండు నానావిధగ్రహ, యుపగ్రహంబులును గలిసి యొకసూర్యమండల (Solar-system) మగును.

నక్షత్రమండలములు(Stellar Systems):—మేధాశాలు రగు నోచదువరులారా! ఇట్లుపలువిధము లగునుపమండలసమేత మగునీ సూర్యమండలము రాత్రిలయం దాకసమున మనము గాననగుననేక వేలనక్షత్రములలో నొకటియని తెలిసికొందురు గాక. ఇట్లే ప్రతినక్షత్రమును గూడ నిట్టిసూర్యమండలమువంటిమండలముగనే మనము భావింపవలెను. దీనికివలె ప్రతినక్షత్రమునకు ననేకయుపమండలములు నుపగ్రహములు నుండుననియే మనము తలఁపవలెను. ఇట్లు యంత్రసహాయ మక్కఱలేక మనకన్నుల కగపడునక్షత్రములసంఖ్యయైదువేలకు మించియుండును. ఏదేనియంత్రముతోఁ జూచినచో నింకను వేనవేలును లక్షోపలక్షలును మనముచూడఁగలము. ఇట్టియీ లక్షలకొలఁదినక్షత్రములన్నియు (అనఁగాననేకలక్షలసూర్యమండలములన్నియు)ఁజేరి యొకనక్షత్రమండల మగును. అట్టినక్షత్రమండలములు ప్రపంచములో ననేకలక్షలును కోట్లునుగలవని జ్యోతిశ్శాస్త్రమువలనఁ దెలియవచ్చుచున్నది. అహో! ఏమి యీప్రపంచబాహుళ్యత!

పాఠకోత్తములారా! ఇట్లత్యంతమహత్తమము ననేకకోటివిచిత్రవస్తువులకాస్పదము నగునీప్రపంచమునకు సృష్టికర్త యగుమహానుభావు నొక్కసారి నిమీలితనేత్రులై నిశ్చలహృదయములతో ధ్యానించి, తదీయప్రజ్ఞావిశేషమున కాశ్చర్యరసమగ్నులరై క్షణమాత్రముతన్మయత్వము నొందెదరుగాక!

ఓం తత్సత్.

శ్లో. రంగత్తురంగమధిరోహతి రంగనాథే, దైత్యారిరాత్రకుతుకః కులిశంబిభర్తి। ఖేదంచమోదముపయాతినగేంద్రకన్యా, నాగాజినేన పరిముహ్యతిమౌళిమీశః॥

రంగనాథుఁడు గుఱ్ఱము నెక్కి వెడలుచుండగా నింద్రుఁడు సంతసించుచు వజ్రాయుధమును చేఁబూనెననియు, పార్వతి ఖేదమును సంతసమును గూడ నొందుచున్నదనియు, నీశ్వరుఁడు గజచర్మముచేఁ దనశిరముఁ గప్పుచున్నాఁడనియు నీశ్లోకార్థము. వారటులఁ జేయుటకుఁ గతంబేదియన రంగనాథుని గుఱ్ఱపుడెక్కలవలన బయలువెడలిన పరాగములచే సముద్రములోనినీరు హరించుటచే నందుడాఁగియున్న మైనాకపర్వతము యొక్క ఱెక్కలఁ గొట్టవచ్చునని యింద్రుఁడును, పార్వతి తనసవతియగు గంగాదేవికి నాశము గలుగునను సంతసమును, తననిజసోదరుండగు మైనాకునిపక్షచ్ఛేదనమగునను దుఃఖమును బొందుచున్నదనియు నీశ్వరుండు తనశిరముననున్న గంగారక్షణార్థము గజచర్మముచే మౌళిని గప్పుచున్నాఁడనియు భావము.

శ్లో. యఃపూతనామా రణలబ్ధవర్ణః, కాకోదరోయేన వినీతదర్పః।
యస్సత్యభామాసహితస్సపాయా, న్నాథోయదూనా మథవా ర
[ఘూణాం.

రఘువంశరాజులకు నాథుఁడైనశ్రీరామచంద్రమూర్తివారుగాని యాదవనాథుండగుశ్రీకృష్ణమూర్తివారుగాని మనలను రక్షించుఁగాత మని యర్థము. పూతనామా రణలబ్ధవర్ణః=పవిత్రమైననామముగలవాఁడును యుద్ధమున నేర్పరి యనియు శ్రీరామపరమైనయర్థము. పూతయనురక్కసిని జంపుటయందు నేర్పరియని శ్రీకృష్ణ పరమైనయర్థము. కాకోదరోయేన వినీతదర్పః=యేన-అదరః-కాకః-వినీతదర్పః-భయము లేని కాకాసురుండు శ్రీరామునిచే శిక్షింపబడెననియు, కాకోదరుఁడు (కాళీయుఁడనుసర్పము) శ్రీకృష్ణునిచే గర్వము లేనిదిగాఁ జేయఁబడెననియు భావము. సత్యభామాసహితః=సత్యముతోడను కాంతితోడను లక్ష్మితోడను శ్రీరామచంద్రుఁడుకూడుకొనెననియు, శ్రీకృష్ణుఁడు సత్యభామతోఁ గూడినవాఁడనియుఁ దాత్పర్యము.

ఈగుళికలు నదీతీరములందును బఘుళ్లయందును భూమిలో 1—2 గజములలోతున దొరకును. గుళికరూపకముగాఁ గాక యఖం డతుండములుగా నుండినయేకాండకంకర (Block Kankar) యని దీనినిఁ బిలిచెదరు. ఏకాండకంకరను చదరములగుతుండములనుగా న ఱకి గోడలు మొదలగునవి కట్టుట కుపయోగింతురు..

నల్లరాళ్లు కొండచరియలందు దొరకునని పైనఁజెప్పఁబడియు న్నది. వీనినిఁ దవ్వువిధ మీాదిగువున నుదాహరింపఁబడు. ఈరాయి పర్వతసానువులవలనను, గండశైలముల (Boulders) వలనను లభిం చును. గండశైలములను పర్వతప్రాంతములనుండి కార్యస్థానములకుఁ గొనిపోవుట కష్టసాధ్యమగుటచేఁ గొండదరినే వలయురీతి నీరాళ్లను చీల్చెదరు. బ్రహ్మాండము లగుగండశైలములను పగులగొట్టుటకుఁ గాని కొండచరియనుంచి రాతితునకలను విడఁదీయుటకుఁగాని తుపాకి మందు లేక (Dynamite) డైనమైట్ అనిచెప్పఁబడునొకయగాదు మందును గాని యుపయోగింతురు. ఈమందుల నుపయోగించువిధ మెట్టిదనిన కొండచరియయందు గజమున కొకరంధ్రము, ఒకటిమొద లు రెండంగుళములు వైవారము గలదానినిగా నారసము (Jumper) లతోఁ బొడుతురు. ఈరంధ్రములయొక్క లోతు కొండచరియయొ క్కపరిమాణము ననుసరించి యుండును. సామాన్యముగా నొకగజ ములోతుండినఁ జాలు. ఈరంధ్రములవరుస కనిష్టనిరోధరేఖకు (Line of least resistance) సమకోణముగా (at right angles) నుండవలయును. కనిష్టనిరోధకొలత యనగా రాతియొడ్డునకును రం ధ్రములరేఖకు నడుమనుండు సమీపపుకొలత. రంధ్రముల నింపు మందుమొత్తము శిలాపరిమాణము ననుసరించి యుండును. రంధ్రము లలో మూడుమొద లారంగుళములవఱకును మందు కూరవచ్చును.

రంధ్రము పైభాగము తెఱచియుండినయెడల వేటుయొక్కయదరు వ్యర్థమగును. కావున రంధ్రముయొక్కయూర్ధ్వభాగమును నల్లమట్టితో నింపి చక్కగా గట్టనఁజేసెదరు. మన్ను పోయకమున్నె మందంటించుటకుగాను వత్తినొకదానిని మందునందు గుచ్చి దానిచుట్టును మంటిని గట్టనఁజేయవలయును. వత్తినంటించుతరి నాస్థలముచుట్టును నూరుగజములవఱకు నిర్మానుష్యముఁ జేసి యొకఁడు వత్తినంటించి పరుగెత్తి దూరమునకుఁ బోవలయును. వత్తియొక్కనిడువు ననుసరించి కొన్నినిమేషములైనతరువాత నగాదుపేలును. ఏకారణముచేతనైన నగాదు పేలకయెడలఁ గొంచెముకాలము నిరీక్షించి దగ్గఱకుఁ బోవలయును. కొన్నిసమయములందు రంధ్రములయందు తిరిగి మందుకూరవలసివచ్చును.

పెద్దరాళ్ల నీవిధముగఁ జీల్చినతరువాత దానిని చిన్నితునియలుగఁ జేయుటకు మందు నుపయోగింపనవసరము లేదు. విదీర్ణరేఖ (Line of clearage) ననుసరించి పైనఁజెప్పినరీతిని రంధ్రములఁ బొడిచి మధ్యమధ్యను మోటయులి యనునొకయాయుధవిశేషముచేఁగొట్టిన నారేఖానుసారముగా గండశైలములు బ్రద్దలగును. రాళ్లను పగులగొట్టుకూలి రాతియొక్కపరిమాణము ననుసరించియుండును. సామాన్యముగా నల్లరాళ్లను పగులగొట్టుట కడుగునకు (ఘనము) రెండణాలుమొద లెనిమిదణాలవఱకు వెచ్చమగును. బొంతరాయి చీల్చుట కడుగున కొకయణా సగటున కావలసియుండును.

ఇటుకలు:—పర్వతరహితములై, రాళ్లు సులభముగా నలవడని ప్రదేశములందు మానవుఁడు గృహనిర్మాణమునకై శిలాతుల్యములగు నిటుకరాళ్లను సృష్టిచేయవలయును. శిలలను సులభముగా నిచ్చవచ్చినరీతిని రూపభేదములనుగాఁ జేయుట కష్టసాధ్యమైనపనియై యుం

డును. ఇటుక లన్ననో చిన్నవిగా నుండుటచేతను, పనికి ననువగుచందమున వానిని సృష్టింపవలనుపడును గావునను కుడ్యాదిగృహోపకరణములను స్వేచ్ఛానుసారముగ శిల్పి యిటుకలతో నిర్మింపనగు. ఈకారణములచే సాధారణముగా గృహము లిటుకలతోనే కట్టఁబడుచున్నవి. ఇటుకలు సులభముగ క్షారబాధితము లగును. చవుటినేలలయందు భూమి ననుసరించి యుండుకుడ్యభాగములను రాతిచేఁ గట్టుట శ్రేయస్కరంబగు. ఇటుక లనగాఁ గాల్పఁబడినమంటిముక్కలు. మంచి యిటుకకు లక్షణము లెవ్వియన (1) వ్రేలాడగట్టి సుత్తితోఁ దాఁకిన నిటుక కంగున మ్రోగవలయును. (2) పచ్చియిటుకకన్నఁ గాల్పఁబడినయిటుక లాఘవమై యుండవలయును. (3) రంగు మెరుపు, లేక గౌరవర్ణము గలిగియుండవలయును. (4) చిల్లుముకట్టి యుండకూడదు. (5) ఒకగజమెత్తునుంచి జారవిడిచిన క్రిందపడి తునియలు కాకూడదు. (6) ఇటుక గర్భమందు పగుళ్లు, వాయుగుబ్బలు మున్నగునవియు నుండఁగూడదు. (7) నీటిలో నానవైచినఁ గొంచెమైనను మెత్తఁబడకూడదు.

ఈమృదుత్వము కాలుపు తక్కువగుటచే సంభవించును. బాగుగఁ గాలనియిటుకలను కవురియిటుక లందురు. నీటిలో నానవైచిన యిటుక పీల్చెడినీటియొక్కబరువు, ఇటుకయొక్కభారములో 13 వవంతును మించియుండఁ గూడదు. ఇటుకలను వివిధములగుపరిమాణవంతములనుగాఁ జేయుచున్నారు. ఈదేశమందు బాహుళ్యముగాఁ బల్చనియిటుకలను జేయుట వాడుకయైయున్నది. ఈయిటుకలదళసరి 1½ అంగుళము మొదలు 2 అంగుళములవఱకు నుండును. ఇటుకకు బొడుగును వెడల్పును ఘనమున కనుకూలముగా నుంపక విపులముగా నుంచుదురు. దీనికిఁ గారణ మేమని విచారింతము. పలుచనైనయిటుకలు

స్థిరముగునిలుకడ గలిగి యుండును గనుక నిటుకలతోఁ గట్టఁబడుకు డ్యాదిగృహాంగములు సుస్థిరము లగునని యీ దేశీయులయభిప్రాయము ని తోఁచెడిని. ఇది కొన్ని యుపపత్తులచే వితండవాదమని చెప్పనగు. ఏలయన నిటుక మిగులపలుచనిదైనయెడల బలహీన మగును. ఒక గోడయొక్క దృఢత్వము తదంతర్భాగము లైన యిటుకలయొక్క దృఢ తననుసరించియే యుండును. వేఱొండు కారణ మిటుకయొక్క పరిమాణ ము హెచ్చయిన నది బాగుగఁ గాలదనెడిభయమని తోఁచెడిని. ఈ భయ మిటుకలదహనక్రమము బాగుగఁ దెలియకపోవుటచేఁ గలిగె నని చెప్పవచ్చును. ఇటీవల పాశ్చాత్యులమార్గముఁ జూచి మనవారు నిటుకలను పెద్దవిగాఁ జేయుచున్నారు. దక్షిణదేశమందు జనులకు సన్నపుటిటుకయందలిమూఢనమ్మక మింకను పోలేదు. ఇటుక 9 అంగుళముల నిడుపు $4\frac{1}{2}$ అంగుళముల వెడల్పును $2\frac{1}{2}$ మొదలు 3 అం గుళములవరకు ఘనమును గలిగి యుండవలయునని పాశ్చాత్యులను భవముననుసరించి స్థిరపఱచియున్నారు. ఈకొలతలలో మనము ము ఖ్యముగా గమనింపవలసినవిషయ మేమనగా నిటుకయొక్క నిడుపు వెడల్పుకంటె రెండురెట్లుండవలయుననునది. కుడ్యనిర్మాణతత్త్వము లో నిది యొక్క ప్రధానాంశమై యున్నది. గోడమందర కట్టవలె నన్న నిటుకలపరిమాణ మిట్లుండవలయును. మందర యనగా నిటు కకు నిటుకకు నడుమనుండెడి సందు వరుసవరుసకును మారుట. ఇటు ల మారికయుండిన గోడ బలహీనమగును.

ఇటుకలను మంచములని చెప్పఁబడు చిన్నచట్టములతోఁ జే యుదురు. ఈచట్టములు సాధారణముగా కఱ్ఱతోఁ జేయఁబడును. లక్షలకొలదియిటుకలు చేయునవసరమున చట్టములలోపలిభాగమం దినుపరేకునుగాని యిత్తడిరేకును గాని స్థాపితము చేయవలయును.

దీనివలన చట్టముయొక్కలోపలికొలతలు మారకుండును. ఇటుకయొక్కపరిమాణ మిటుకనుపట్టెడు నచ్చుననుసరించి యుండునుగావున చట్టముయొక్కలోపలికొలంత లిటుకయొక్కవైశాల్యముననుసరించి యుండవలయును. తడిమన్నెండిన స్రుక్కి కొరతయవునుగాన నచ్చుయొక్కవైశాల్య మిటుకయొక్కవైశాల్యముకన్నఁ గొంచె మధికముగా నుండవలయును. అచ్చులోపలికొలతలు $9\frac{1}{4}$, $4\frac{5}{8}$ అంగుళము లుండవచ్చును. మంచియిటుకలు చేయవలెనన్న మంచిమంటి నుపయోగించవలయును. ఇటుకకు మంచిమన్నన నేమియో విచారింతము. ఇటుకమన్ను ముఖ్యముగా మూఁడుభాగములకలయికచేఁ నగుచున్నది. అవి యేవనిన:—బంకమన్ను (Loam.) రేగటిమన్ను (Clay) గరువుమన్ను (Marl.) పచ్చమంటియం దిసుకపా లధికముగా నుండును. కేవలము బంకమంటితోఁ జేయఁబడినయిటుకలు పగులును. పగులకుండుటకు, ఇసుకపాలు నధికముగాఁ జేర్పవలయును. ఇసుకను కొలఁదిమీఱి యుపయోగింపఁగూడదు. ఇటుకను గాల్చినపుడు తక్కినమంటితో నైక్యము గానియిసుక యిటుకగర్భమందు నిసుకవలెనే నిలిచిపోయి యిటుకకు బలహీనత జేకూర్చు. ఇటుకలు సులభముగా ముక్కలగు స్వభావము కలవియగు. సున్నపురాళ్ళుగలమంటి నుపయోగించిన నిటుకలన్నియుఁ జెడిపోవును. దీనికిఁ గారణ మేమనిన:—సున్నపురాయి యిటుకగర్భమందుండి చక్కగాఁ గాలును. తరువాతనిటుక యార్ద్రమైన దానిలోపలనుండుసున్నపురాయి పొంగి ముగ్గగును. ఇటుల నుబ్బుటచేత నిటుకలు బీటలుతీయును.

ఇటుకమన్ను తయారుచేయువిధము. మంటిని త్రివ్వి కుప్పగా పోయవలయును. మంటితో నిసుకపాలుగాని సున్నపుపా లనగాగరువుమన్నుగాని మిశ్రముచేయవలసినయెడల నీతరుణమందే చేయవలయు

ను. మంటిలోని రాళ్ళు మొదలగు బాహ్యపదార్థముల నేరివేయవలయును. మంటి నిటుల నారనిచ్చిన దానిలోని వాయువిశేషము లంతరించిపోవును. మంటియొక్క యుబ్బుట, కుక్కుట మొదలగు దుర్గుణములు నశించును. తరువాత మంటిని నీటితోఁ గలిపి చదుకు చేయవలయును. మంటిలోని రాళ్ళు తీసివేయుటకు నిదియొక మంచితరుణము. మన్ను బాగుగ నానినపిదప కలిపి త్రొక్కి యడుసుగాఁ జేయవలయును. చదుకు యంత్రము (Pug mill) లోవేసి త్రిప్పినయెడల బహుమృదువై బాగుగా నలిగి యేకదేశమగు ననుగుణ్యత కలిగియుండును. చదుకుయంత్రము గానుగవలె నుండు. మధ్యనుండు రోటిలో మన్ను వేయఁబడును. పాత్రము నెడ్లు త్రిప్పుచుండును. ఈపాత్రమునకు నినుపకత్తు లమర్పఁబడియుండును. ఈకత్తులు మంటిని బాగుగా మర్ధించి పేశమువలెఁ జేయును. యంత్రము లేనిచోఁ గాలితో త్రొక్కి యడుసును జేయవలసియుండును. అడుసు సిద్ధమైన తరి మంచములలో వేసి యిటుకలను బట్టవలెను. చదునైన భూమిని జూచి కళ్ళముగఁ జేయవలయును. మొదటిరక మిటుకలను బల్ల లేక బెంచిమీఁద కోయుదురు. వీటిని బెంచి యిటుకల(Table moulded bricks) నిపిలిచెదరు. మంచములో మన్ను వేసి చక్కగా నాలుగు మూలల నదిమి మన్నచ్చును పూరించునటులఁ జేయవలెను. లేనియెడల నిటుకలు ఆకారవిహీనములై బలహీనములగును. ఉపరిస్థితమైన మంటి నొక బద్దతోఁ గోసివేయవలెను. బెంచియిటుకలను జేయునప్పుడు మంచములోని మన్ను నొక మరచే నదిమి గట్టన చేయుదురు. దీనివలన నిటుకలు బలాఢ్యములై సమకోణములు గలిగియుండును.

# కృతజ్ఞత.

కృతజ్ఞత యన రూఢ్యర్థముంబట్టి స్వవిషయమునఁ బరులొనర్చెడుమే లెఱింగి మఱవకుండుట యనియు యథార్థముంబట్టి స్వకృతాన్యకృతసుకృతదుష్కృతములెల్లఁ దెలిసి మఱవకుండుట యనియుఁ దేలినది. ఇందు రెండవపద్ధతి నవలంబించుట యసంభవము గాదా? మనుజులు పుట్టినతరువాత జరిగినపనులే యెఱుంగనప్పుడు తత్పూర్వమునందలికృతము లెఱుంగు టెట్లు? స్వకృతములయం దజ్ఞానకృతములునుఁ బరకృతములయందుఁ బరోక్షకృతములు దెలియవు గదా. ఇఁక మిగిలినవానిలో ననంఖ్యాకము లగుదైనందినకృతంబులఁ దాత్కాలికముగ నెఱిఁగినను వానినెల్ల గ్రమక్రమమున మఱవకుండుటెట్లు? ప్రజ్ఞాశాలికిఁ గూడ విస్మృతి జెందకుండుట మిగులఁగష్టము. మొదటిపద్ధతియందుఁ గూడఁ బరోక్షమున జరగినవాని నెఱుంగుట కష్టము. మఱియుఁ దల్లిగర్భమునఁ బ్రవేశించినదిమొదలు జన్మాంతమువఱకు మన కెవ్వరో యొకరు మేలుచేయుచుండుటవలననే మన కీప్రపంచమున దినము దొరలుచున్నది. గర్భదరిద్రుఁడు మొదలు మహేంద్రవైభవ మనుభవించువానివఱకుఁ బ్రతిమనుజుఁడుఁ బరోపకృతివలనఁ గాలక్షేపము చేయుచున్నాఁడు. మహారాజు రాజ్యవైభవ మెచటనున్నది? అనురాగపూర్వకమును స్వాతంత్ర్యప్రదము నగునను చరులసౌజన్యమున నున్నది.

ఈపైరెండుపద్ధతులయందుఁ గూడ నీయసంఖ్యాకము లగుకృతముల సమగ్రముగఁ దెలిసికొని మఱవకుండుట యసంభవము. కావు

న సీమఱవకుండవలసినకృతముల కవధి యేదైన నుండవలయును. అందులకుఁ బ్రతిస్వల్పవిషయమునను నెప్పటికప్పు డొరులొనర్చెడు మేళ్లు తెలిసికొనఁబ్రయత్నింపవలయు ననియుఁ దెలియవచ్చినవానిఁ బట్టి యాజనులవిషయమునఁ గృతజ్ఞతాపూర్వక మగునభిప్రాయములఁ గలిగియుండవలయు ననియు మిగుల నుత్కృష్టకార్యము లనఁదగి తనకే కాక లోకమునందలినిఖిలప్రజలకు సౌఖ్యము నొసఁగుక్రియలయందును స్వవ్యాపారములయందు మార్పుఁ గల్గించి తన్నా లోకోపకారిగఁ జేయఁదగినపరకృతము లగునుదారక్రియలయందును నప్రమత్తత గలిగియుండి వానినెల్ల గ్రహియించి గ్రహియించినయంతవట్టు మఱవకుండవలయు ననియు నవధి యేర్పఱచుకొనవచ్చును. సమర్థులగువారింతకు మించునటులఁ గృతజ్ఞత గలిగియుండవలయును. ఇట్టికృతజ్ఞానమునకెల్ల ననుభవమే ప్రధానము; కాని యనుభవజ్ఞానము సాధారణముగ నప్రత్యక్షములగుకృతములఁ దెలియఁజేయుట కష్టము. వాని నెఱుంగుటకు మార్గములు వేరుగ నున్నవా లేవా యనిన నట్టిపరిజ్ఞానమదృష్టవశంబునను బరేంగితజ్ఞానమువలనను శ్రుతపరిచయంబునను నధీతవిద్యావిశేషంబునను సంప్రాప్తమై యనుభవైకవేద్య మగుతొలుతటిజ్ఞానమువలన నినుమడింపఁబడి ప్రపంచమునందలిసకలవిషయంబుల ననుభవంబునకుఁ దెచ్చుటయందు సహకారియై యుండును. ఈ సందర్భమున "జీవయాత్రకు మిగుల నవసరములై పూర్వవాసనాసంలబ్ధము లగుస్వల్పవిషయంబులందుఁ గాక మిగిలినయర్థంబులెల్ల గ్రహించునపు డెల్లరు విద్యలు గ్రహించునపుడు దొలుదొల్త నెటుల బోధింపఁబడుదు రారీతినే వారలచేత ననుభవజ్ఞానము స్వీకరింపఁబడుచుండును. అందువలన ననుభవజ్ఞాన మెల్ల నధీతజ్ఞానముయొక్కపరిణామమేకాని యొండొకటి కాదు" నిబుద్ధిమంతులు గొందఱు తలంచు

చున్నారు. ఈవిషయమునఁ దెలుపునది యెద్ది యన నధీతజ్ఞానము గొప్పవిషయములం దనుభవజ్ఞానమునకన్న మున్నుగాఁ జనుచున్నను నీపత్రికాముఖమునందలిసంస్కృతశ్లోకము తెలియఁజేయునటుల నది యావిద్యల గ్రహియించువానిసహజలక్షణంబులనుబట్టి యుండునుకాని వేరుకాదు. అనుభవమున నెట్టివి సమకూరుచుండు నట్టివిషయములకు సంబంధించినజ్ఞానమే యధీతవిద్యలందుఁ దెలియవచ్చుచుండుఁ గాని తదితర మంతగాఁ దెలియరాదు. అందువలననే ప్రతిగురువునొద్దనుఁ బ్రతివిద్యార్థియు శిష్యుఁడుగా నుండి యాయావిషయములం దేకరీతిజ్ఞానము వడయలేఁడు. కావున గురుశిష్యులకు సహజలక్షణంబులయం దేకరీతి జూపట్టవలయును. అట్లుగానినాఁడు వారియుద్యమములు విఫలము లగును. అటులని యనుభవైకవేద్యమగుజ్ఞానమునకు నధీతవిద్యవలనఁ గలుగుజ్ఞానమునకు భేదము లేదనియుఁ దలఁపవలదు. కేవలము ననుభవైకవేద్యపరిజ్ఞానమే జ్ఞానమనునహంకారివచనంబులును బాటింపరాదు. స్వశక్తిపాటవంబుననే బ్రహ్మజ్ఞానము వడయుటకనుభవజ్ఞానము కారణమును సహకారియు ననియు నయ్యది సమగ్రముగ లభించుటకుఁ బ్రపంచమంతయుఁ దెలియుట యావశ్యకమనియు నందువలన బ్రహ్మజ్ఞానము గావలయువారందఱితోడను నందును నెక్కుడుగఁ దెలిసినపండితులతోడ నుక్కవంబు విడిచి ముచ్చటించి వారియభిప్రాయముల సకలవిషయములయందుఁ గైకొనవలయుననియు నది యసంభవమగుటవలన వారలు వివిధాభిప్రాయములఁ దమతమవ్రాతలమూలమునఁ దెలుపుడుజేయుచున్నారు గాన వారిగ్రంథములఁ దిలకించుటవలనఁ దమయభిమత మొడఁగూడుననియుఁ దెలుపుచున్నాము. అటుల గ్రంథజాలములఁ దిలకించి యనుభవశాలియగు గురువరునొద్ద నధ్యయనముసేయుటవలన సాధారణముగ జ్ఞానము

వ్యాపించుటయు నజ్ఞాన మొకపూాల నణఁగియుండుటయు సంభవించును. అధీతవిద్య ప్రాక్తనజ్ఞానము ననుభవవిద్య యధునాతనజ్ఞానము నొసంగును గావున రెండును గలవారికి సనాతనవస్తుపరిజ్ఞానము గలుగును. ఇఁక నీవిషయ మిచట ముగించి ప్రధానాంశముం గూర్చి ముచ్చటింతము.

కృతజ్ఞతయన నొరులు స్వవిషయమున నొనర్చిన మేలు మఱవకుండుటయని తెల్పఁబడియె. కృతజ్ఞత నెఱపుటయన నటుల మేలు మఱవకుండుటయనిమాత్రమే మహనీయులయాశయమా? లేక మేలునకు బ్రతిగ మేలొనర్చుటకూడ నావశ్యకమని వారియభిప్రాయమా? యనువిషయము సిద్ధాంతము చేయవలసియున్నది. అటు లొనర్చునపుడు మనము చర్చింపవలసినవిషయములలోఁ బ్రజలకుఁ గృతజ్ఞత యంతర్గతమైయుండినఁ జాలునా లేక బహిర్గతమై యొరులకు వ్యక్తమగునటుల నుండవలయునా యనునదియు వ్యక్తము కావలసియే యున్నయెడల నయ్యది వాగ్రూపమునఁ జాలునా? లేక క్రియారూపమునఁ గూడ వలయునా యనునదియుఁ బ్రాధాన్యములు.

కృతజ్ఞత మనంబులయందుఁ గలిగినఁజాలు ననినయెడలఁ గృతజ్ఞులు కృతజ్ఞానహీనులుఁ గూడ నొకేతీరున లోకంబునకుఁ జూపట్టుదురు. భేద మగోచరంబగుటఁ జేసి కృతజ్ఞానగంధహీనులు గృతజ్ఞులవలె విశ్వసింపఁబడుటయు నటులు గాకున్నను నెప్పుడేనియు నవసరము వొడమినపు డెద్దియేనియు గతవిషయమునఁ గృతజ్ఞతలేనివారు కృతజ్ఞులవలెఁ దెలిపికొనఁగాఁ బూర్వపక్షము సేయఁబడకుండుటయు మఱికొన్నియెడలఁ బరులయందుఁ గృతజ్ఞుల నకృతజ్ఞులనియు నకృతజ్ఞులఁ గృతజ్ఞులనియు నజ్ఞతవలననో వంచకస్వభావమువలననో తెలుపుడు చేయ దానితత్వము సత్యాసత్యనిర్ధారణనిపుణు లనుప్రఖ్యాతివహించు

సర్వజ్ఞంమన్యులు గ్రహింపకపోవుటవలనను సర్వసాక్షి యగుపరమా
త్మయొకఁడు సర్వవ్యాపియై యుండిన న్నాతఁడేని ధ్యానిని గనుగొనినయ
టుల నెద్దియైన రూపమున నావిషయయాథార్థ్యము ప్రత్యక్షము
గా లోకమున నిలిపికొనకపోవుటఁ జూచుచుండుటవలననుఁ దొలుత
గతానుగతికంబగులోకంబును వంచించి యవజ్ఞులగుప్రజలు వంచింపఁ
బడునంత సర్వజ్ఞుఁడగుపరమాత్మ పూర్ణముగ వంచింపఁబడుననున
హంభావము మిక్కుటమగుటవలనఁ గ్రమక్రమంబున నావేశించిన
యహంకారము నాస్తికభావమును వృద్ధిసేయ నవసానమువఱకు నా
నాస్తికభావము విడువకపోవుటవలనఁ బ్రజ లథోగతికి దారిదీయుదురు.
అటు లథోగతికిఁ బోవు టెట్లు? హిరణ్యకశిపునివలె నాస్తికభావము
గలిగియుండియుఁ బరమాత్మునందుఁ జేరి యనశ్వరపదవి నందుదురన
వలదా యని యూహించువార లనేకులు గలరు. కాని యట్టిపదవి
యంతమాత్రమున సులభసాధ్యము గాదు. సాధారణముగాఁ బ్రజల
కు నీచాతినీచం బగునాస్తికభావము వ్యభిచారిలక్షణంబులు గలదై
యుండును. అనఁగా వాదప్రతివాదములు వచ్చునప్పుడు స్వాకృతదు
ష్కృతంబుల గోపనముసేయుటకు నయ్యవి బయలువడిన వాని సమ
ర్థించికొనుటకు మాత్రము నాస్తికత యుండును. తక్కినకృత్యంబు
లందెల్లఁ దమయాస్తికత పైకి వచ్చి యొకవింతభయము గలిగించు
చుండును. హిరణ్యకశిపునివిషయమున నన్ననో వారు వీరు పెఱవాఁ
డు కన్నసుతుఁడనక యెవ్వరేనియుఁ దనకన్న వేఱ దైవత ముండె
నని తెలుపువారి హింసించుచు దాన దైవత మనునిశ్చలహృదయ
ముతో నుండినవాఁడు. కావున నతనికి వచ్చినముక్తి సాధారణము
గా మనకు వచ్చుననుట యసంభవము. అధోగతిపాలైనను గానిండు
కృతజ్ఞతవిషయమై మానేర్చినవంచన చేయుదుము కాని విడువమని

యట్టిపనికిఁ బూనినవారలు మేము కృతజ్ఞులము గాము కృతజ్ఞులకు మోక్ష మెదురువచ్చినదా యేమి యని నిర్భయముగ మాటులేనివర్తనము గలిగి యుండవచ్చును. కాని సత్య మారీతి నున్నటులఁ దోఁపదు. ఏలయన నీకృతజ్ఞంమన్యులు గృతఘ్నబుద్ధులు సనశ్వరపదంబు వచ్చునని భ్రాంతిపడి లోకంబు వంచింపఁగడంగి తుదకుఁ దారు వంచింపఁబడి నిరాధారమగు నున్నతపదవి కెగిఱి యుత్తరోత్తరకాలము లయందలిసఱవడియుందుఁ. దొలుత గలిగినచో ఱవ లేక పతనంబు ప్రారంభమై చేయునది లేనియప్పుడు నిజస్థితి తెలియవచ్చుటవలన విహ్వలత నొంది యచిరకాలమున భ్రష్టత గాంతురు. వీని నాలోచింప లోకంబునఁ గృతజ్ఞత గలవారెల్లఁ దమకృతజ్ఞత వ్యక్తముచేయవలయునటుల నొనర్చువార లుత్కృష్టు లగుదురనినఁ బ్రజలకుఁ బలువుర కా భ్రష్టత వాటిల్లదు. అందువలన నీకష్టంబు తొలంగునని తలంపవచ్చును. వ్యక్తముచేయునపుడుమాత్రము వంచకులు కృతజ్ఞత యున్నచోట లేనియటులను లేనితావుల నున్నయటులను దెలుపనేరరా భ్రష్టులు కాదలఁచినవారికి మార్గములు లేవా యనిన మనోగతంబు లగువిషయంబులయాథార్థ్యము నిర్ధారణమొనర్చుటకంటె వ్యక్తమగువానిని నిరూపించుట సులభతరమని గ్రహింపవలయును. తొలుతటిమార్గము భ్రష్టతకు దోహదము సేయును. రెండవమార్గము ప్రజలు సదసద్విచారణ మొనరించి యభినందించియు నింధించియు విమర్శ జేతురుగావున భ్రష్టత గలిగించువర్తన మన భయముపొడమును. కృతజ్ఞత వ్యక్తముకావలయు ననుట కింకొక కారణము గలదు. కృతజ్ఞత ప్రశంసనీయ మగుగుణమగుటచేత పురోభివృద్ధినభిలషించు ప్రతిమనుజుఁడు దానియందు శ్రద్ధాళుఁడై యుండవలయును; మఱియు స్వతస్సిద్ధముగ శ్రద్ధలేనివా రొరులఁ జూచి నేర్చికొనవలసియున్నది.

కావున లోకోద్ధరణార్థ మవతరించినమహానుభావులు తమయభివృద్ధి కొఱకు బోధింపకపూర్వమే మనంబులం దెల్లపుడును గృతజ్ఞులై యుండగలరు గావున వారిపరమార్థమునకు లోపము లేకున్నను గృతజ్ఞతాస్వరూపం బెఱుఁగనివారికి దానియందు శ్రద్ధగలుగుటకై కృతజ్ఞులు తమ కాగుణంబునందుఁ గలతాత్పర్యము వ్యక్తముచేయవలసియున్నది. మఱియు గృతజ్ఞత నెఱపుట మిగుల కష్టమైనను నిఖలప్రజలకు నయ్యది యవలద్రోయరానిదనియై యున్నది. కృతజ్ఞబిరుదము వహియించుట కభిలాషము జనులకెల్లరకు సహజముగా నుండును. కృతజ్ఞత నెఱపుట ప్రజల కావశ్యకము. కృతజ్ఞత నాధారముచేసికొని యే సంఘము లేర్పడినవి. కృతజ్ఞతాపరులు గానివారు సంఘమునుండి బహిష్కరింపఁబడుట కర్హులు. సంఘమునుండియే కాదు ప్రపంచమునుండియు సృష్టినుండియుఁగూడఁ బహిష్కరింపఁదగినవారు. ఏలయన నేకాకిగ నుండువానికి సహితము కృతజ్ఞత దుర్లంఘము. అట్లైనఁ బైనఁ దెలుపఁబడినటులఁ గృతజ్ఞతయం దితరులకు శ్రద్ధ గలిగించు టావశ్యకమనుట యేటిమాట. కృతజ్ఞత తమకుఁ గలయటుల వ్యక్తముచేయుటవలన నొరులకు స్వతస్సిద్ధముగ లేని యెడలఁ దాము తెచ్చిపెట్టఁగలరా? వారలకే యుండిన వీరలు వ్యక్తీకరించి క్రొత్తగఁ దెచ్చునది యేమి యనిశంకించుకొని కృతజ్ఞత గలిగినటులఁ బరులకు వ్యక్తముజేయ నవసరములేదని చెప్ప వలదు. ఏలయన లోకమున నెవ్వ రేసుగుణము కలిగి యున్నను దానిని పరులుగూడఁ గలిగియుండునటు లొనర్చుట సంఘముయొక్క యభిప్రాయముగదా? కృతజ్ఞత సద్గుణములలో నగ్రగణ్యమైనది గావునఁ గృతజ్ఞులగువారలెల్లఁ గృతజ్ఞతయం దితరుల కుత్సాహము గలిగించుట విధియై యున్నది. అందులకు వారుతమమనంబులందుఁ గృతజ్ఞతగలయపుడు సం

దర్భములఁ బట్టి దానిని బరులకుఁ దెలుపుటకై వ్యక్తముసేయవలసి
యున్నది. అటుల వ్యక్తముచేయుటవలనఁ బరులఁగృతజ్ఞతయందు బ
ద్ధహృదయులఁ జేయలేకపోయినను దామైనఁ గృతజ్ఞతయందు బద్ధా
నురాగులై యుండక మానరు. తమ కాగుణంబునందలితాత్పర్యము
తాము వ్యక్తముచేయుచున్నఁగాని నిలువదా యనవలదు. ఎంతటికృ
తజ్ఞులును కృతజ్ఞత నంతరంగమునఁ గలిగియుండి తదనుగుణప్రవర్త
నులై యుండఁదలఁచినను దమకృతజ్ఞతను వెల్లడిసేయనియెడలఁ దొ
లుత సుకృతమొనర్చినవారియెడఁ గృతజ్ఞత సూపకుండిన నైహికం
బునఁ దమకు నష్టము గలుగునప్పుడు కాని తమకు హానికలుగునపు
డు కాని యెద్దియేనియు నభిప్రాయభేదము వొడమెనేని యొరులకుఁ
దాము కృతజ్ఞులై యుండవలయునటులఁ దొలుత వ్యక్తముచేయకపో
వుటవలనఁ బరులకుఁ దెలియదుగదా యని యజ్ఞానాంధకారమునఁ గ
న్నుఁగానక కృతజ్ఞతఁ దాత్కాలికముగఁ గప్పిపుత్తురు. అవసరము
వెంబడి నటులు సేయఁజేయఁ గృతము మఱచుస్వభావము గలవార
లగుదురు. కావునఁ గృతజ్ఞత వ్యక్తముచేయకుండుటవలనఁ గృతజ్ఞులు
గూడఁ గృతజ్ఞతయందుఁ బ్రమాదముచెందుట కవకాశముచిక్కును.
ఒకసారి కృతజ్ఞతగలవారివలె వ్యక్తముచేసికొనిన నవసరముంబట్టి
దద్భిన్నముగఁ బ్రవర్తించునెడలఁ బరులు నిందింతురని వెఱచియైనఁ
దొలుతఁ దమమనంబులందుఁ గలన్యాయ్యమార్గమును దప్పక వర్తిం
తురు. కావున వ్యక్తముసేయుట తమశ్రేయస్సునకుఁ గూడ ముఖ్య
ము. గురువునొద్ద బఠించినవిద్యసహితము సతతంబుఁ బునశ్చరణము
సల్పుచున్నను శిష్యులకు బోధింపకున్న బుద్ధియందు నిలువదని పెద్ద
లు చెప్పుచుండఁగా నెవ్వరు నెఱుంగనివిషయము పరులు బోధింపక
తమయంతటతాము గ్రహియించినవిషయము నొరులనిర్బంధములేక

సతతము మననముచేయుదు రనుట యేటిమాట? విషయములు పెక్కు లైనపుడు తొలుతటివి విస్మృతిఁజెందుట కవకాశము లేదనుట వింత గాదా? విస్మృతిఁజెందినపుడు ప్రత్యవాయము ప్రత్యక్షముగఁ గాన్పింపనపు డనవసరనిర్బంధము తెచ్చిపెట్టుకొనునంతటిమూర్ఖులే ప్రజలు? వాదమునకు వలె నన్న నిది లోకవిరుద్ధమని తెలుపుటకు సిద్ధపడువార లనేకు లుండవచ్చునుగాని వారెల్లఁ గృతము మఱచుట కలవాటుపడినవారై యట్టియవస్థయం దుండుట తెలియనేఱక యీ విషయము తమకు సంబంధించుటంజేసియు నిది యుండకూడనిలక్షణముగుటంజేసియు నటుల లోకవిరుద్ధమని భావింతురు. వారు వాదింపఁదమాతమాపడుటయైనఁ గృతజ్ఞత గలిగి యుండఁగూడదనియు వ్యక్తము చేయవలదనియుఁ గాదుగావున వారలు చెప్పిరని దీని త్రోసివేయవలదు. పనిబట్టి కృతము మఱచువారు కోటికొక రుందు రనునదికూడ సందియము. అట్టివారు వ్యక్తముచేసినను ప్రయోజనము లేదు. అట్టి వారి నిర్బంధపెట్టినను వారికి వేరయుద్దేశము గలిగిన వ్యక్తముచేయునపుడే కృతమునకు విరుద్ధముగా వ్యక్తముచేయవచ్చును. కావునఁ గృతజ్ఞులు దమకృతజ్ఞతఁ బరులకు వ్యక్తముసేయుట శ్రేయస్కరమనియు వ్యక్తముచేయుటవలన శ్రమలు గలిగినను పతనము గలుగదనియుఁ దేలుచున్నది.

మనోగతాభిప్రాయములు వ్యక్తములగుట వాగ్రూపమునను గ్రియారూపమునను గదా? అందు మొదటిదగువాగ్రూపమునఁ గృతజ్ఞత వ్యక్తముచేసినఁ జాలుననినయెడల నిజముగఁ గృతజ్ఞత గలవారికిని గృతజ్ఞత గలవారివలె నటించుజనులకును భేదము ప్రజలకుఁ దెలియుట మిగుల గష్టము. మఱియు ననేకులకుఁ గృతజ్ఞత నెఱపుట సహజప్రవర్తనమునకు విరుద్ధమగుటవలనను గృతజ్ఞతయందు విముఖతఁ జూపినఁ బ్రజలు మన్నింపకపోవుటవలనను బ్రజల

యందుఁ దమకు మాన్యత గలిగినఁగాని యైహికవ్యవహారముల మ
హత్తరు లనుఖ్యాతివహించుటకు వీలులేకపోవుటవలనను లేనికృతజ్ఞత
గలదని నుడువవలసివచ్చుటచేత నటులఁ బలుచోటులఁ దెలిపిననుఁ ద
మవచనంబుల విశ్వసింతురో లేదో యనుభయమునఁ గృతజ్ఞత తమ
కంతర్గతమై మనస్సునందుఁ గలదని సూచించుటకును నవసరమైన
బొంకుటకు నవకాశము గలుగును. అటుల బొంకునపుడెల్ల మనఃప్ర
చారంబు లెంతటిపరేంగితశాలురకుఁ దెలియరా వనునమ్మకమును
నొకవేళఁ దెలియవచ్చినను వక్తలమనంబులం దున్నవి లేనటులను
లేని వున్నటులను లేవనియు నున్నవనియుఁ దెలుపగా నెదిరి నమ్మక
పోయినను యథార్థము గ్రహించువారివలెఁ దోఁచినను గలతత్వమి
ట్టిదని సహేతుకముగా సిద్ధాంతము సేయుట యసంభవమని యూ
హించికొని తారు తమవిషయమునఁ బొంకుటయకాక కృతజ్ఞతగల
యితరులఁ గృతజ్ఞతావిహీనులుగఁ దెలిపినఁ దమ కొకింతఘనత వా
టిల్లునని భ్రాంతిపడి పరులమనంబులఁ దదితరులకు విపరీతముగఁ బ్రద
ర్శించుచుందురు. కావునఁ బ్రజలు కృతజ్ఞత వాగ్రూపమున వ్యక్త
ముచేసినఁ జాలునను నెడల నెద్దియేనియుఁ గార్యము జరుగునపుడు మే
లుపడయువారలు కృతజ్ఞులుగనుండిరా లేదా యనునది యగోచరమ
గుటయు దానియాధారమునఁ గార్యాంతరములయందుఁ గృతజ్ఞత లే
నివారలు గలవారివలెను కృతజ్ఞతగలవారలు కృతజ్ఞతావిహీనులుగ
ను మత్సరు లమత్సరులుగను మత్సరులుగానివారలు దుర్మత్సరులుగ
ను నసూయాపరు లనసూయాపరులుగను నసూయలేనివార లసూయ
గలవారివలెను దగినసందర్భమువచ్చినపుడెల్లఁ దెలియవచ్చుటవలన స
త్యాన్వేషణపరులై పరులక్రియలవలన జ్ఞానమువడసి సుకృతంబు
లొనర్చునభిలాషము గలవారలకు సత్క్రియాచరణం బన్న విముఖత
గలుగును. అందువలన లోకంబునకుఁ దన్మూలంబున గలుగునుపకృతి

గలుగకపోవుటవలన లోకంబునకు మిపుల నష్టము సంభవించును.

ప్రజలయందు వంచకస్వభావము లేదనియు వారు యథాస్థితినే తెలుపుదురు గాని యున్నవి లేనటులను లేని వున్నయటులను నితరుల మోసపుచ్చుటకుఁ బ్రకటింపరనియు నూహించి పైనఁదెల్పినచిక్కు వాటిల్లదని యెంచినను వాగ్రూపమున వ్యక్తముచేసినఁ జాలుననినఁ గృతజ్ఞత యథాస్థితి తెలియవచ్చుట సాధారణముగఁ గల్ల. ఏలయనఁ బ్రజలెల్లరు సత్యాసక్తులుగా నుండవచ్చును గాని తమవాక్కులచేతఁ దమమనంబులందలియభిప్రాయములయథాస్థితి దెలుపఁగలిగియుండరు. మనవాక్కులు చిలుకలకుఁ బలుకులు నేర్పఁబడున ట్లొరులచే నేర్పఁబడినవియు మన మొకరిఁ జూచి నేర్చికొన్నవియు గావునను నటులు గాకుండ మనమనంబులందలియభిప్రాయములు స్వతస్సిద్ధముగ బయలు వెడలి శీఘ్రముగఁ బ్రవహించుస్వభావము గలవి కావునను శబ్దార్థతత్వవిచారణము పూర్తిగాఁ జేయనివారియొద్ద భాష నభ్యసించునపుడును నర్థవిచారణము మనంబునకుఁ బూర్ణముగఁ గోచరము కాకయుండ వాగ్జాలముల గ్రహియించునపుడును భాషాపారీణుల మనుకొనుమనబోటు లుపయోగించెడుశబ్దములలోఁ జాలవఱకు నిరర్థకపదంబులుండునుగావున మన మన్యోన్యసంభాషణము లొనర్చునపుడు శ్రోతలకు వక్తలవాక్కులవలన తన్మనోగతాభిప్రాయములు తేటతెల్లమగుననుట వట్టిమాట. స్వల్పాభిప్రాయము గలవారు బహుళాభిప్రాయసూచక మగుపదగుంభన మొనరించునటులే యభిప్రాయకోటులు గలవారలు తదనుకూలక్రమముగలపదజాలము లుపయోగింపక స్వల్పపదముల వాడుచున్నారు. ఇదియు నదియుఁగూడఁ బలుకువారిమనంబు వినువారలకు స్పష్టము జేయుట కష్టము. ఒకచో భాష నేర్పువారు సమగ్రముగఁ దెలుపఁదలఁచినను దాని నభ్యసించువారు సమగ్రముగఁ దెలియఁగోరినను శబ్దజాలముల కాభాష నేర్చినప్రజలందఱు నొకేయర్థ

ము గ్రహియింపనేరకున్నారు. ఒకవేళ నెచ్చటనేనియు నసాధారణప్రజ్ఞాశాలు రగుపండితులు బయలువెడలి చక్కనియభిప్రాయములఁబూర్తిగఁ దెలియునటుల వాగ్రూపమున వ్యక్తముచేసినను శ్రోతలకందలిభావంబు సమగ్రముగ గ్రహియించుశక్తియు నుండదు. శక్తియుండిన నోపిక యుండదు. ప్రజలకుఁ దొందర గలిగింపక యాఁగియాఁగి సావకాశమునఁ దిలకించి యర్థంబు వారు గ్రహియించుట కనుకూలమగునటుల మంచిమంచియభిప్రాయరత్నంబులఁ గోలఁదిమాత్రముగ నెంచి రచియించినపండితవరేణ్యులగ్రంథంబుల మొదటినుండియుఁ దుదవఱకు నేమివిశేషము గలదో చూతమని శ్రద్ధతోఁ జదువశక్తి చాల నిజాల్మికు లఖండవేగంబు గలిగి పోవుమనఃప్రవాహంబునందలి యనంతాభిప్రాయముల నెదిర్చి మాటాడు నంత గ్రహియింతురనుట పాటింప వీలులేదు. అటుల గ్రహింపఁగలిగినబుద్ధికుశలు రరుదుగాఁగాని కాన్పింపరు. అట్టివా రాభాషఁ జదువ నభ్యసింపకున్న జదువనేరగుగాని పండితగ్రంథముల విన్నయంత వానిని సమగ్రముగా గ్రహియింపనే గ్రహియింతురు. "అరుదుగా నుందురనుట తప్పు. అచ్చటచ్చట గాన్పించుచునే యున్నారు" నియూహించువార లుందురేని వారు పరులవాక్కుల వినునంతపరాభిప్రాయములఁ గ్రహియించుసూక్ష్మబుద్ధులకును బరులమాటల వినునంతవక్తలమాటల గ్రహియింపనేరక స్వాభిప్రాయములపరులవాక్కులకుఁ బొసఁగునటులఁ గన్పట్టుటచే నటుల స్వబుద్ధిపాటవంబునఁ జమత్కరించుప్రతిభాశాలురకును నభేదాధ్యవసాయముఁ గల్పించుచున్నారు. ఈలోపము సాధారణముగాఁ బ్రతిజనునకుఁ బ్రతిభాషయందును జూపట్టును. వీనినెల్ల నాలోచింపఁ గృతజ్ఞత వాగ్రూపమున వ్యక్తముచేసినఁ జాలుననకుండఁ గ్రియారూపమునఁగూడ వ్యక్తముచేయవలయుననిన బాగుండునని యూహింపవలసియున్నది.

హిందుదేశమున వ్యవసాయాభివృద్ధినిరోధకము లగుస్థితిగతుల లో నీక్రిందివి ముఖ్యమని యొకవ్యవసాయశాస్త్రజ్ఞుఁడు వ్రాయుచు న్నాఁడు.

1. కర్షకుఁడు సామాన్యసస్యములను పైరుచేయుటయే వ్యవసాయమనునపోహ గలిగియుండుటయుఁ బాశ్చాత్యదేశములలోవలెఁ బశువులను, ఇతరజంతువులను, పాలకొఱకే కాక మాంసముకొఱకును పెంచుట మొదలగుజంతుకృషిశాఖల నవలంబింపకుండుట.

2. రైతులపొలములు తక్కువవిస్తీర్ణము గలిగియుండుటయు, నీవిస్తీర్ణమయినను నేకఖండముగ నుండక పలుచోట్ల నుండుటయుఁ దగినపెట్టుబడి పెట్టి విరివిగ వ్యవసాయముఁ జేయుట కవకాశము లే కపోవుట.

3. వ్యవసాయదారుఁడు తనకుటుంబపోషణమునకుఁ గావలసిన వస్తువులను పండించుటయే ప్రధానకర్తవ్యముగ నెంచి యెక్కువలాభకరమయినవ్యాపారయోగ్యము లగునితరసస్యములకుఁ ప్రాముఖ్యత నీయకపోవుట.

4. విలువగలపంటలను పండించుటకుఁ దగిననీటివసతులు లేకపోవుట.

5. అప్పుడప్పుడు కఱవులు ప్రాప్తించి రైతు పెట్టుబడినిమిత్తముంచుకొనుస్వల్పధనముగూడ వ్యయమైపోవుట

× × × ×

పైలోపములను దీర్చుటకు రైతులందు విద్యావ్యాపనమును నందుమూలమున జ్ఞానాభివృద్ధియుఁ గలిగించుట ముఖ్యసాధనములు. విద్య సామాన్యవిద్య సాంకేతికవిద్య యని రెండువిధములు. మొదట సామాన్యవిద్య కొంత గలిగినఁగాని సాంకేతికవిద్య కవకాశము తక్కువ. ఇప్పటివ్యవసాయశాఖలు (Agricultural Departments)

వ్యవసాయాభివృద్ధికి గాను జేయుచున్నకృషిలో నీరెండింటికిని గూడ తగినంతప్రాముఖ్యత నీయక తామన్వేషణమువలనఁ గనుగొనునూతనపద్ధతులను రైతులకు ప్రదర్శించుటయే యీదేశపువ్యవసాయాభివృద్ధికి ముఖ్యసాధనమని యామార్గమునే యవలంబించుచున్నారు. ప్రస్తుతస్థితిగతులం దిట్టిసాధనమే యనుకూలమయినను విద్యావ్యాపనము లేనియెడల ముందుముందు దీనివిలువ యంతగా నుండదు. సాధ్యమైనంతత్వరలో ప్రారంభోచితవిద్యావిధాన మవలంబించి యభివృద్ధిసాధనములతత్వమును దెలిసికొనుటకును కొందరకయినను తమంతటదాము నూతనమార్గాన్వేషణముఁ జేయుటకును దగినజ్ఞానమును గలిగించుట యావశ్యకము.

× × × × ×

రైతులపొలము లేకఖండములఁ జేయుటకు జర్మని మొదలగు దేశములలో పాలకులు శాసనసహాయమున నొకరిపొలము లొకరికి మార్చుచున్నారు. అవసరమయినప్పుడు సొమ్మిప్పించి చిన్నచిన్నతునకలను విడిపించి ప్రక్కరైతులకుఁ గలుపుచున్నారు. ఇట్లే యీదేశమునను గృషి జరుగవలసియున్నది.

× × × × ×

రైతుల ధనలోపమునుదీర్చుటకు సహకారోద్యమమే ముఖ్యసాధనము. దీనిని వ్యాపింపఁజేసి వారలు గొంతకాలము క్రమమార్గమున వ్యవసాయము జరుపఁగలుగునట్లు చేసినయెడల నిందువలనఁ బేదరికము వదలి మార్గమునఁ బడుదురు. ఈవిషయమున నిటీవల చాలకృషి జరుగుచునే యున్నది.

× × × × ×

నూతనజలాధారములను గల్పించుట కవకాశములు చాల తక్కువగుచున్నవి. కావున నిప్పు డున్న జలాధారములు చెడకుండఁజూచు

కొనుచు నీటిని పొదుపుగ వాడుటవలన నెక్కువవిస్తీర్ణమునకు నీటిపారుదలచేయుటవలన విలువగలపంటలను పండింపవలెను. రైతులకు తగినధనసాహాయ్య మొనగూర్చి నూతులను త్రవ్వుకొనునట్లు చేయుటచేఁగూడ నీటిపారుదలను వృద్ధిచేయవచ్చును.

× × × × ×

చెట్లక్రిందసస్యములు బాగుగఁ బెరుగవని వ్యవసాయదారుల కనుభవైకవేద్యమే. కాని యిందులకుఁ గారణము లిదివఱ కెవరును బరీక్షించియుండలేదు. సామాన్యముగఁ జెట్లక్రింద నీడచేత సస్యములు పెరుగవని రైతులయభిప్రాయము. చెట్లవేళ్లు నేలయందలిసారమును లాగుకొనుచుండుట నచటసస్యములు బాగుగఁ బెరుగకపోవుటకు సామాన్యముగ నూహింపఁదగిన మరియొకకారణము. కాని యీ రెండు కారణములును గూడ చెట్లక్రింద సస్యములు పెరుగకపోవుటకు తగినంత బలవత్తరములు గావని చెప్పుటకు హేతువులు గలవు. నీడయే యీవంధ్యతకుఁ గారణమైనయెడల చెట్లు నరికివేసినతర్వాత నచట సస్యములు బాగుగఁ బెరుగవలెను. నిస్సారముచే నచట సస్యములు పెరుగవనినయెడల యెరువు తగినంత చేసినయెడల సస్యములు బాగుగఁ బెరుగవలెను. ఈ రెండుపనులు చేసినను సస్యములు బాగుగఁ బెరుగుటలేదని కొన్ని ప్రయోగములవలన నిర్ధారణచేయఁబడెను.

× × × × ×

కావున చెట్లక్రిందినేలయొక్కవంధ్యతకుఁ గారణములు నీడయు నిస్సారతయుఁ గాక మరికొన్నిగూడ యుండవలెను. ఈవిషయమయి పూనావ్యవసాయాన్వేషణస్థానమునందు జాతీంద్రనాథసేను గారనునొకరసాయనశాస్త్రజ్ఞుఁడు కొన్ని పరిశోధనలు చేసియున్నారు. చెట్లున్నచోట కొన్నిలవణములు సస్యములు బాగుగఁ బెరుగుట కుండతగినపరిమితికంటె నెక్కువగఁ గూడుచున్నవనియు నందువలన చెట్లసమీప

మున నున్న మన్ను చవిటినేల యగుచున్నదనియుఁ గనిపెట్టెను.

× × × × ×

ఇట్లు నేల చౌడుబారుట కొన్ని జాతుల చెట్లసమీపమున మఱి కొన్నిటిసమీపమునందుకంటె విస్తారముగఁ గానవచ్చుననికూడ నీ శాస్త్రజ్ఞుఁడు కనిపెట్టెను. రావిచెట్టుక్రిందను చింతచెట్టుక్రిందను వెదురుడొంకసమీపమునను చౌడు హెచ్చుగనుండెను. సిస్సూచెట్టుక్రింద నిట్లు విస్తారముచౌడు పుట్టుటలేదు.

× × × × ×

చెట్లు విస్తారము నీటిని దీసికొని తమయాకులగుండ గాలిలోని కావిరిరూపమున వదలివేయును. వేళ్లు విస్తారము నీటిని దీసికొనుచుండుటచే చుట్టుపట్లప్రదేశమునుండి చెట్టువైపునకు తేమ జరుగుచుండును. ఇట్లు జరుగునపు డానీటిలో నేలయందలి లవణములన్నియుఁ గూడ కరగి చెట్టువైపునకుఁ బోవును. ఇందు కొంతభాగము చెట్ల కుపయోగకరమగు లవణములతో చెట్లచేఁ దీసికొనఁబడును. తక్కినది నేలనుండి యావిరిరూపమున గాలిలోనికిఁ బోవును. ఇట్లు పోవునపు డందలి లవణములు నేలయొక్క యుపరిభాగమున విడువఁబడును. పైనేలయందలి తేమ యావిరిరూపమునఁ బోయినకొలఁదిని క్రిందితేమగూడ పైకి లవణముల నీడ్చుకొనివచ్చి విడిచి యావిరియైపోవును. జిగటనేలలయం దిట్లు లవణములు శీఘ్రముగఁ గూడుకొనుట కెక్కువయవకాశము గలదు. చెట్టునీడ యున్నప్పటికంటెఁ జెట్టుకొట్టివేసి నేలకు బాగుగ నెండతగులగనే బాష్పీభవన మెక్కువగుటచే నీలవణములు నేలపైభాగమునకూడుట మరింత హెచ్చయి చవిటిమచ్చలు స్పష్టముగ గాననగును.

× × × × ×

ఈపై చిన్నకతనుండి మఱ్ఱివిత్తువలన మహావృక్షంబుచందంబున దాదాపుగ నారునూఱుపద్యములచే విలసిల్లుమహాప్రబంధకథ వొడమె. అది యెట్లనిన.

చేదిదేశంబునకు రాజధాని యగుప్రతిష్ఠానపురంబు శుక్తిమతీనదీతీరంబున సకలసంపద్విలసితం బఃఖు యొప్పు. ఆనగరంబున కధీశ్వరుం డగువసురాజు సార్వభౌముండై భూమండలంబు పాలించుచుండె. అక్కాలంబున నొక్కనాఁడు హిమవంతునికొడుకు కోలాహలనామకధరాధరశ్రేష్ఠుండు శుక్తిమతికి నడ్డుపడి యానదిని నిరోధించుటచే లోకములెల్ల తల్లడిల్ల వసుచక్రవర్తి తనబొట్టనవ్రేలితో గవ్వతెరంగున నెగమీటి లోకోపద్రవమును మాన్పి భూజనుల రక్షించె. అంత దేవేంద్రుండు వసురాజు నతిలోకపరాక్రమమునకు నివ్వెరపడి వచ్చి యతనితో స్నేహంబు గావించుకొని మణిభాసమానమగునొక్కవిమానం బొసంగి యతని కుపరిచరనామధేయం బిడి నిజలోకంబునకుం జనియె. కోలాహలుఁడు వసురాజవిజితుఁడై సిగ్గుపడి యతనిపురమునకు దాపునఁ బడియుండ నప్పర్వతము ననుగ్రహించి యతఁడు తనకు దానిం గ్రీడాశైలంబుగఁ జేసికొని యందప్పుడప్పుడు విహరించుచుండె. ఇట్లుండునంత వసంతం బత్యంతసంతోషకరంబుగ నరుగుదేర వనపాలకులు వచ్చి రాజుతో నుద్యానశోభ విన్నవించి దానిం గనుఁగొను మని వేఁడుకొన నతండు వనవిహారకౌతుకాయత్తచిత్తుండై నర్మసఖునితోడం గూడి యుపవనంబున విహరించుతఱి నొకకిన్నరమిథునం బాతనికిఁ గానుపించి యచిరంబుగ రాజునకు మంగళంబు గలుగు నని చెప్పి కోలాహలశైలంబు దిక్కుగ నేగి యదృశ్యంబయ్యె. అంతట రాజును నర్మసఖుండును కోలాహలదర్శనోత్సుకులై యందేగి తిరుగుచుండ మాధురీధుర్యమై యొక్కచక్కని

వీణానాదము వారిరువురకు వినవచ్చె. రాజు కడువేడుక యడరఁ దన చెలికాని నాపాడెడివా రెవ్వరో, వా రెచ్చట నున్నవారో, గానము సేయుటకుఁగత మెయ్యదియో వివరంబుగఁ దెలిసికొనిరమ్మని పుత్తేర నతఁడు మార్గంబునఁ బొదరిండ్లు మణికందరంబులులోనగురమణీయ ప్రదేశంబులు వేడుకతోఁ జూచుచుఁ బోవఁబోవ నొక్కచోట నొక యుద్యానంబునందు సుందరమణిమందిరంబు గనుపడియె. అందుఁ గొందఱిందుముఖు లున్నజాడ గోడలయందలి ప్రతిబింబములవలనఁ దెలిసికొని రాజసఖుఁడు వారికిఁ దాను బొడఁగానరాకుండఁ దలుపుల చెంతఁ బొంచి చూడ నమ్మణిగృహంబున నున్న యన్నులకెల్ల మతల్లిక యగు నొకపల్లవాధర గానుపించె. అప్పు డయ్యంగనామణి నిజ వీణావాదకౌశలంబునఁ దనచెలికత్తియల రంజిలఁజేయుచుండె. రాజసఖుఁడు ఱిచ్చవడి యమ్మచ్చకంటి మెచ్చుచు నచ్చటనుండి చెచ్చెర వచ్చి రాజున కామెవృత్తాంత మంతయుఁ దెలిపె. వసురా జది విని యంతకుముందు కిన్నరమిథునంబువలన వినినశుభవార్తాజ్ఞప్తికిఁ దెచ్చుకొని సమ్మదంబునఁ దనచెలికానివెంట నచ్చోటి కరుగుదెంచె. అప్పు డక్కన్యకలు మణిమందిరంబునఁగూర్చుండి లేఁదోటలంగూర్చి ముచ్చటించుకొనుపలుకులు వినవయ్యె. ఆపుడు రాజించుకదూరమున నిలిచి గిరికను జూచి తత్సౌందర్యమున కాశ్చర్యపడి తలయూచి మెచ్చుచు నిశ్చేష్టితుండై కొంతవడికిఁ దెలిసి నర్మసఖునిఁ బిలిచి యతని యోగివేషము దాల్చి వెడలి ప్రౌఢిమ వెలయ సమయమెఱింగి స్త్రీలఁ బల్కరించునేర్పు వహించి నైపుణ్యంబున మాటలాడి రమ్మని పంపె. అంత నతఁడు యోగివేషము ధరించి యక్షమాలఁ ద్రిప్పుచు మణిగృహంబుసమీపమునకు నరిగి ప్రవేశసమయంబు ప్రతీక్షించియుండ గిరిక పాడెడిపాటయందు యతికలిసివచ్చె నని యొకకన్యకామణి

పలికినపలుకు విని యదిసందుచేసికొని కపటయతి. ‘‘ఔనౌను. ఇది
గో నీవన్నయట్లు యతివచ్చెన” ని చిఱునవ్వు నవ్వుచుఁ బోయి వారి
యెదుట నిలువ వారచ్చెరువశి నిలువఁబడిరి. గిరికయు లేచి యతీంద్రు
నకు మ్రొక్కి చక్కఁగఁ బూజింప నతఁడు తనకమ్మునియు యొసంగిన
పసిడిగద్దియఁ గూర్చుండె. వారి నుచితాసనంబుల నాసీనల రగుడని
యతఁడు నియమించె. అప్పుడు మంజువాణి యనుసఖి యతీంద్రుఁ
జూచి ‘‘మునిచంద్రమా! మీ రెక్కడినుండి యెచ్చటకుఁ బోవుచు ని
చ్చటికి విచ్చేసితిరి? మీదర్శనంబున మాకు నేడు ధన్యత గలిగె. మీ
పేరు విన మావీనులు వేడుకపడుచున్నవి.” అని యడుగ నతండు
తనపేరు గౌతముఁడనియు తాను సూర్యోపాసనచే మునిత్వము నొం
దెననియుఁ దనకు సకలదేశసంచారసామర్థ్యము కలదనియు యోగశ
క్తిచే నంబరంబున సంచరించుచు నయ్యుద్యానంబునందలివృక్షలతా
దిరమ్యత పైనుండి చూచి యాకసంబుననుండి దిగి యచ్చటకు రా
వారు గనుపించి రనియుఁ జెప్పి యోమంజువాణీ! ఈకాంతజనవృ
త్తాంతంబు విన నాకుఁ గుతుకంబయ్యెడు దాని నెరిఁగింపు మన మం
జువాణి యతీంద్రునకుఁ గోలాహలశుక్తిమతీసంగమం బాదిగ సర్వ
వృత్తాంబును వినుపించె.

2. మంజువాణి వినుపించినగిరికాజన్మవృత్తాంతము విని కపట
యతి సమ్మదంబునం దేలె. వసురాజు లతలచాటుననుండి గిరికం
జూచి యామె తనకు లభించునని సంతసించి యుండె. అంత మా
యాముని కన్నులు మూసికొని కపటధ్యానము చేసి కనులు దెఱచి
మంజువాణిం జూచి ‘‘ఓభామా! ఈకన్యకారత్నం బగుగిరికను వసు
రాజు తప్పక పెండ్లియాడంగలవాఁడు. నేను యోగదృష్టిచే నిది గాం
చితిన’’ ని పలుక మంజువాణి యించుక సంశయించి ‘‘ఓయోగిచం

ద్రా; వసురాజెప్పుడు వచ్చి మాచెలియం గారవించి మాకు సంతసంబుగఁ బెండ్లియాడునో ప్రసన్నుండవై యెఱింగింపుమని వేడుకొన కపటయతి యిప్పుడ నవ్వసురాజు నిచ్చటకు నాయోగప్రభావంబున రప్పింతుఁ జూడుమని మాయాజపంబొనర్చి నలుదిక్కులు సూచి అజ్ఝా యని యొకకపటమంత్రం బుచ్చరింప నవ్వల తీవెలచాటున డాగియున్నవసురా జిదియె సమయంబని వెలువడి వచ్చి కన్యకాబృందంబు సన్నిధి నిలువ వారెల్లరు నతనిం జూచి విస్మితమానసలై యతనిచెలువు గనుగొని నివ్వెరపడిరి. అప్పుడు వసురాజు గిరికను నఖశిఖాపర్యంతము జూచి యక్కన్యచక్కదనమున కక్కజపడి చూచుచుండెను. గిరికయు నట్ల యుండె. అంత మంజువాణి గిరికావసువుల కన్యోన్యానురాగంబు గలుగుటఁ దెలిసి వసురాజుతో «ఓరాజచంద్రా! నీరాకచే నేడు మాకెల్లరకు నుల్లంబులు పల్లవించె. మేము మీచేఁబరిపాలింపఁబడుజానపదులలోనివారము. ఈగిరిక నీపరాక్రమకథలవిని పిన్ననాటనుండియు నలరుచుండు. ఈమె సకలకలాభూషిత. నేఁడీ మునీంద్రునిప్రసాదంబున నీసందర్శనంబు మాకు లభించె» ననుటయు వసురాజు «ఓకాంతామణీ! ఈమునిచంద్రుఁడు మాకు పరమాప్తుఁడు. లోకసామాన్యముని గాఁడు. ఇతనిమంత్రప్రభావంబున మాకు మీమృదుమధురకోమలాలాపంబు లాలింపఁగల్గె" నని వసురాజు పలికినయనంతరంబ యామౌని మంజువాణిం జూచి «ఓతమ్మికంటీ! అన్యోన్యసదృశు లగుగిరికావసువులం గూర్చి పద్మభవుఁడు నిఖిలలోకస్తుతిపాత్రుండయ్యె" నని వారల వీడ్కొని గిరికావసువులకల్యాణసమృద్ధిరస్తని దీవించి మణిమందిరంబు వెడలి యనతిదూరంబున కరిగి యొక్కపొదరిల్లు సొచ్చి తనయతివేషంబు తీసివేసి తొంటినిజవేషంబు దాల్చి రాజు నన్వేషించుక్రమంబున నేతెంచి రాజు సమీపము

నకు వచ్చి యేమియు నెఱుఁగనివానిచందంబున నద్భుతంబు నొందు చు నిలిచియుండె. అప్పుడు గిరికాదికన్యకాజనం బతని జూచి యతని పలుకుబడియు, రూపరేఖలును గనుగొని యతడు మున్ను సన్యాసివేసంబు దాల్చి వచ్చినవానింగా నెఱింగి యతనివాక్కౌశలంబును భావించి ముసిముసినగవులు నవ్వుచు రాజుపంపఁ గపటయతివేషంబుఁ బూని వచ్చి యతని నిటకు రప్పించె నని తలంచిరి. అంత గిరిక చెలికత్తియలు దన్ను పరిహాసములు సేయ సిగ్గువడి మణిమందిరంబున నున్నయొక తెరచాటునకు వెడలి నిలిచె. అప్పుడు రాజు గడు జడిముడి వడుచునుండె. గిరిక తనసఖులు చేసినహాస్యములకు డెందంబు గందఁ దనకు బాల్యమునుండియు సహచారిణియై వనవిహారంబునకుఁ దోడు పడుకలహంసిక రాదయ్యె నని చింతించుచుండ నదియు నప్పుడ వచ్చి యోకన్యామణీ! నీకు మంగళప్రదంబుగ మునీంద్రులు కల్పపాదప కుసుమంబులు మంత్రించి మీతల్లికి నిచ్చిరి. ఆమె యవి నీకొసంగఁ దలఁచి నిన్ను బిలువుమని నన్ను బంప నిన్ను దోడ్కొనవచ్చితి రా రమ్మని చెయి బట్టి దిగువ గిరిక యరుదేర నుద్యమించుతఱి చెలికత్తియలు వచ్చి యీయతిథికిఁ బూజ లాచరింపక యూరక వెడలుట ధర్మంబుగాదు. ఇతనివలన ననుజ్ఞ గైకొని పోవుట తగవని యామెను నిలిపి రాజువలను జూచి ఓరాజచంద్రమా! మాసఖపై ప్రేమవాయకుండు మని చెప్పి గిరికం దోడ్కొని తమయునికిపట్లకుం జనిరి. అంతవసురాజు గిరికాదేవివెనుకఁ గొంతదవ్వరుగుచుండె. గిరికయు దుమ్మెదసుజూచు నెపంబునను కలహంసిం బలుకరించుమిషంబునను వెనుకవెనుకఁ జూచుచు నరిగె. వసురాజు విరహతాపపరవశుఁడై గిరిక మణిమండపంబునకు మరలి వచ్చి మున్ను గిరికవీణ వాయించినచోటును డాగియున్న తెరయును వీక్షించి తనచెలికానితో సరససల్లాప

ము లాడుచు ధైర్యంబు పూని నిజనగరంబున కేగి తనపడకయిల్లుఁ జొచ్చి పల్లవాధర నుల్లంబునఁ దలంచుచుండె.

3. పిమ్మట గిరికయు రాజుం దనమనంబునం దలంచుచు విరహావిహ్వల యయి చెలులం గూడి యుద్యానంబున కేగి పువ్వులు గోయుచు జలక్రీడలు సేయుచుండ విరహం బుద్రేకించె. గిరికచెలికత్తె లుద్యానంబున రతీమన్మథుల నొకచిత్రపటమున వ్రాసి వారినిద్దరఁ బూజించి స్తుతియించి గిరికకు విరహతాపంబుమాన్ప మారుని బలుమారు ప్రార్థించిరి. ఎంతచేసినను విరహతాపంబు దీరక గిరిక మూర్ఛపడియె. చెలికత్తియ లామెకు శిశిరోపచారంబులు సలిపిరి. గిరిక కొంతవడికిఁ దెలిసి విరహతాపభరంబున సైపజాలకుండుట గనుంగొని చెలికత్తియలు గిరికావసువులంగూర్చునుపాయంబు చింతించుచుండ మంజువాణి తాను రాజుకడ కేగి యతనిస్థితి దెలిసికొని గిరికయవస్థ యతనికిం దెలిపి సంఘటనాచాతురి నెఱపి వచ్చెద నని చెప్పి యా రాతిరి యాకాశమార్గంబునఁ బ్రతిష్ఠానపురంబున కేగి గిరికాదేవితారహారం బతని కొసంగి యతనిముద్రికను దీసికొనివచ్చె.

4. వసురాజు గిరికాదేవిం గామించుటయు గిరికకు నారాజమౌళియం దనురాగంబు కలిమియు విని యింద్రుండు వసురాజువలనఁ దనకుఁ గలచెలిమి సార్థకంబుగఁ గోలాహలునికడకు నితరదిక్పాలసమేతుండై చని పెండ్లిమాట లాడి వసురాజునకు గిరిక నిప్పించుటకుఁ గోలాహలు నొప్పించి వసురాజువివాహమహోత్సవంబునకు నాయత్తుం జేసి పెండ్లివారి వెంటఁబెట్టుకొని పరిణయంబు సమ్మోదకరంబుగ జరిపించి తత్సమయంబున నింద్రుండు వరునకు నమూల్యమణిగణంబులును, ఒకదివ్యవేణుదండంబును, ఒకగదయు కానుక లిచ్చె. తక్కినదిక్పాలురును నానావిధవరంబు లొసంగిరి. కోలాహ

లుఁడును శుక్తిమతియు దమయనుంగుకూఁతుని బతిగృహంబున కనుపుతఱి నమ్మద్రియకు తద్దయుఁ బ్రేమచే బుద్ధులు గఱపి యనిపిరి. వసురాజు గిరికాసమేతుండై నిజపురంబునకు వచ్చి శోభనంబు గావించి యెల్లసుఖంబులు ననుభవింపుచుండె.

5. భారతమునం దున్నమూలకథకును బ్రబంధంబునందలికథకును దారతమ్యము చూచినచో భేదంబు తేటపడును. రామరాజభూషణుఁడు పలుతావుల కాళిదాసుశాకుంతలమును రఘువంశమును ననుసరించి తనప్రబంధకథను రచించుట కరతలామలకంబుగ గనుపట్టెడి. వసుచరిత్రయం దిట్టిపెద్దకథ యుండఁ గొందఱు వసుచరిత్రమునందుఁ గథ యేమియు లేదనియు వట్టివర్ణనమే యనియు నుడువుట గడు వింతగదా! ఈప్రబంధరత్నమునందలివర్ణనము లెంతమనోహరముగ నుండునో కథయునుంగూడ నంతహృద్యంబుగ నుండుననుట నిక్కము. ప్రబంధమునందలికథ యతిదీర్ఘముగ నుండుట రమ్యముగాదు. అనతిదీర్ఘము ననతిహ్రస్వమును గాని కథ మనోహరవర్ణనములతో నుండిన రమణీయముగ నుండును. వర్ణనకావ్యములకుఁ బెద్దకథ యవసరముగాదు. రఘువంశాదికావ్యములయందలికథలు పెద్దవి గావు. మహాకావ్యములకు వలసినయష్టాదశవర్ణనములచేఁ బూర్ణము లగుటచేఁ గావ్యము లన్నియు గ్రంథవిస్తరసమన్వితములై భాసిల్లుచుండు. కథావిషయంబున వసుచరిత్రము సంస్కృతకావ్యంబులకును దెనుగుప్రబంధములకును గొరంతగలయది కాదు.

ప్రథమాశ్వాసము.

| ఇందుగలవర్ణనములు. | పద్యసంఖ్య. |
| --- | --- |
| (1) దేవతాస్తుతి | ౮ |
| (2) సంస్కృతకవిస్తుతి | 1 |

(3) ఆంధ్రకవిస్తుతి 1
(4) కుకవినింద 1
(5) తిరుమలరాయసభాదివర్ణనము 9
(6) కృతిపతివంశాదివర్ణనము 64
(7) షష్ఠ్యంతములు 5
(8) పురవర్ణనము 24
(9) వసురాజవర్ణనము 10
(10) వసంతవర్ణనము 12
(11) వనపాలాగమనము 8
(12) రాజరథయానవర్ణనము 8
(13) ఉద్యానవర్ణనము 10

పై పద్యములు గాక నాలుగువచనములును మూడాశ్వాసాంత స్తుతిపద్యములును గలవు.

శా. శ్రీభూపుత్త్రివివాహవేళ నిజమం • జీరాగ్రరత్నస్వలీ
లాభివ్యక్తి వరాంఘ్రిరేణుభవక • న్యాలీలయంచు న్మదిం
దాభావింప శుభక్రమాకలనచేఁ • దద్రత్నముం గప్పసీ
తాభామాపతిప్రోచుత న్దిరుమలేం • ద్రశ్రీమహారాయనిన్.

ఈపద్యమునందు నాటకశైలిగఁ గావ్యార్థసూచనము చేయఁబడినది. "భూపుత్త్రి" అనుదానిచే గిరిపుత్త్రియగుగిరికయు వివాహవేళ యనుదానివలనఁ దద్వివాహంబును "తద్రత్నముంగప్ప" ననుదానివలన కోలాహలుండు శుక్తిమతీనదిపైఁ బడుటయుఁ బోత్రపుత్రన్ అనుదానివలన వసురాజు శుక్తిమతీనదీపరివాహ ముద్రేకించి భూమిని ముంచివేయుటవలన లోకులకుఁ గలిగినయుపద్రవమును మాన్పిరక్షించుటయు సూచితంబులయ్యె. ఇట్లే యితరప్రబంధములయందును గా

వ్యార్థసూచనంబు గన్పట్టుచున్నయది.

2. "శ్రీభూ" యనుచోట నొకచమత్కారంబు గలదు. తేనాలి రామకృష్ణుఁడు పైపద్యమును జూచితిరుమలరాయునిసముఖమునఁ ద నయరచేతిలో బూదెలో "శ్రీభూ" యని వ్రాసి ఘూంత్కారయుక్తంబుగఁ జదివి "శ్రీ" పోయె నని పల్కుటచే రాజునకు నమంగళప్రదంబుగాఁ గానుపింప నతఁడు వసుచరిత్రఁ గృతినొందుట మానెనని యొకవిచిత్రకథ కలదు. ఇది నిజమైనను గాకున్నను శాస్త్రవిషయ మొక్కటి యిందుఁగలదు. ఈపద్యమునందు శృంగారరసము వర్ణింపఁ బడినది. శృంగారమును వర్ణించునపు డత్యంతసుకుమారార్థసందర్భముగ గోమలవర్ణసంఘటితపదములు ప్రయోగింపవలయు. పైపద్యమునం దట్లుగాక మధ్యమకైశికీవృత్తికి నుచితము లగుపదములు పడినవి. అందుచే "శ్రీభూ" యని యుచ్చరించునపుడు కొంచెము శ్రుతికటుత్వము గానుపించును. అందువలననే రామకృష్ణుఁడు పైరీతిగ నీపద్యమును హేళనముచేసెనని కింవదంతి కలిగినది. పైపద్యము సరసముగను గంభీరముగ నున్నను పదసంఘటనము సుకుమారముగా లేదు. కైశికీవృత్తి యుత్తమస్వరూపముగ గాన్పించుటలేదు. మధ్యమకైశికీవృత్తి ప్రథమపక్షము గాదు. శృంగారవర్ణనసందర్భమునఁ బైపద్యమునకంటె మార్దవతరంబు లగునవి కవులురచియించిరి. "అత్యర్థసుకుమారార్థసందర్భా కైశికీమతా" యని కైశికీవృత్తిలక్షణము వ్రాసి తరువాత "మధ్యమారభటీత్వన్యా తథా మధ్యమకైశికీ, వృత్తీ ఇమే ఉభే సర్వరససాధారణే మతే" యని విద్యానాథుఁడు చెప్పినచొప్పున నిప్పద్యమునందు మధ్యమకైశికి తేటయగుచున్నది. రామరాజభూషణుఁడు శృంగారమును వర్ణించునపుడుసైత మీపాతోఁ-మలపదములు ప్రయోగించుట యతనికి నైసర్గికము. ఈపద్యమునందు శృంగారరసమున కుచితం బగునతికోమలపదరచన వర్ణింప

బడియుండలేదని నాయభిప్రాయము.

3. "తాభావింప" ననుచో నాత్మార్థక మగు"తా"యను శబ్దము వట్టిపడికట్టుగఁ బెట్టినయది. అది యుండుటవలన నర్థపోషణముగాని లేకుండుటవలన రసదూషణముగాని గలుగనేరదు. ఇచ్చట "పాదపూరణమాత్రం యత్తన్నిరర్థక ముచ్యతే" యనులక్షణమును బట్టి నిరర్థక దోషము గన్పట్టుచున్నది. "ప్రసన్నేన మే" యనులోకోక్తి కిది లక్ష్యం బయ్యె.

చ. భళిభళి మంచిమాటతె పప్రబంధమునా జలరాశి డానిలో
వలినెపుసు ౙగణింతురె యపారములో మణులెల్ల నుండఁగాన్

అని యున్నను కావ్యమునందు శక్యమగునంతవఱకు నెంతచిన్నదోషమైన నుండఁదగదు.

శ్లో. తదల్పమపి నోపేక్ష్యం కావ్యే దుష్టం కథంచన
స్యాద్వపు స్సుందర మపి శ్విత్రేణై కేన దుర్భగం.

అని దండి చెప్పినట్లు కావ్యమునం దల్పదోషమునయిత ముపేక్షింపఁదగదు. శరీర మంతయు నెంతసుందరముగ నున్న నిఁచుక బొల్లియున్నచో నెంతయు నసహ్యముగ నుండునుగదా.

శ్లో. "ఏకోహి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణే ష్విపాంకః." యనఁగాఁ జాలసుగుణము లుండియు నందొక్కదోష మున్నది లెక్కసేయరాదనెడి కాళిదాసుపలుకు కావ్యవ్యతిరిక్తవిషయంబని యాలంకారికులు సిద్ధాంతీకరించిరి.

4 "తిరుమలేంద్రశ్రీమహారాయునిన్" ఇచ్చట శ్రీశబ్దము మొదటనుంచుట యుపపన్నము. అట్లుగాక యస్థానమునఁ బడినది. సామాన్యముగా "శ్రీతిరుమలేంద్రమహారాయునిన్" అనవలయును. "శ్రీగంగాధరరామారాయులు" అని యందురుగాని "గంగాధరశ్రీరామారాయు" లనుట వికృతము.

పింగళసంవత్సరాషాఢమాసమునందలి

# చంద్రగ్రహణము.

"హా దైవమాయా! దైవగతి దాటువార లెవ్వారు లేరుగదా! విధివిధానంబుఁ దారుమారు సేయఁగఁ దెలిసిన దైవజ్ఞులును దచ్ఛాస్త్రభాష్యకారులును మందునకైనఁ గానరారుగదా! గాంభీర్యాదిప్రస్తూయమానధీరోదాత్తలక్షణలక్ష్యభూతుండును, నగాధాంతరంగప్రవర్తమాననిర్మలగుణరత్ననిచయుండును నగుసాగరుండు తనవలన నుద్భవించినకళానిధి గ్రమక్రమాభివృద్ధి గాంచి యథాపూర్వముగ క్షీణతఁ జెందక తనకన్నులయెదుట విపరీతకాలమున క్షయబాధవలన గ్రసియింపఁబడుటఁ జూడవలసివచ్చెఁగదా! ఆక్షయబాధ దలంపఁగనైన నలవిగామిఁ దనయంతరంగంబు తరంగితంబై పొంగిపొరలుచునుల్లోలకల్లోలంబై యెంతకొట్టుకొనుచున్నను దానింతయేసియు వేలాతిక్రమణంబు గాకయుండ మెలంగుట చూపరహృదయంబుల మిగుల విషాదంబు గలిగించి దనవారిఁ జలింపఁజేయుచున్నది. అట్టిసమయంబునఁ బ్రజలెల్లఁ దమసానుభూతిఁ జూపుటకో యన నాశుక్తిమంతు నిదరిఁజేరి యచటఁ గ్రుంకి తదేకధ్యానమునఁ బరవశులగుచున్నారు. విషాదమునఁ గళవళపడువారిఁ గలచుటవలన సంక్షోభ మెక్కుడగుఁ గాని యుపశమనము గలుగుట దుర్లభ మని యెంచి యాతని దర్శింపనోడి తత్సతీసందర్శనం బొసర్చి కొందరట విచారంబునఁ గ్రుంకుచున్నారు. మఱికొందరటులొనర్ప నసమర్థులై నిర్మలత నెసంగుచు సన్నిహితప్రవర్తనము గలుగుసరసులదరి కరిగి విచారమున మునుంగుచున్నారు. అపరిమేయమాహాత్మ్యము గలుగునాతండును నిజముగ

సానుభూతిగలవారలు దెలిసినవారలు దెలియనివారలు మిత్రులు నరులు నిరంతరము తనప్రక్క మెలంగువారు నించుక దూరమున మసలువారలు దఱచు తనదరికి వచ్చువారలు నప్పుడప్పుడు తన్నుదర్శించువారు తన్నెన్నఁడు దర్శింపనివారు దన్నుఁజూడనేరనివారుఁ జూడఁగూడనివారు పంకంబు తనయందుంచువారు బాధాకరులుబోధాశాలురువీరువారనక యెవరువచ్చినను వచ్చినవారలకుఁ దనతహతహపాటించుక వెలిబుచ్చుచున్నటులఁ గనుపఱచుచు దనయుత్తలపాటెల్లలోనణంచికొనియుండుటఁ గాంచి యజ్ఞాతజ్ఞానప్రభాపటలనిరంతరులు నిర్మలాంతరంగులు సకలుపప్రవర్తనులు నగుకొందఱిండ్లయందే యుండి యాతనికళానిధికి మోక్షము గలుగుటకును దరువాత జనియించినవైభవలక్ష్మి యాసముద్రునింటఁ గలకలలాడుచుఁ బర్వంబులఁ గల్గించి యాతని నుప్పొంగఁజేయుటకును మనంబు నియతపరచి జపంబులఁ గావించుచున్నారు! ఇట్టికష్టము సంభవించుటకుఁ గారణమగునీదుష్టవత్సరము కశ్మలత యాకళానిధికళల నాక్రమింప నాగ్రహణము పింగళవర్ణమై యొప్పుచున్నది. సూర్యపరిభ యాకళానిధిపైఁ బూర్ణముగఁ బర్వకుండ నాంతకము గలిగినదియూర్ధ్వపాఢమునసే గదా! అందును శుక్లపక్షము సౌమ్యవాసరము దలఁచుకొన్న గుండె లవియుచున్నవి. ఏలయన నీగ్రహణమువలన సముద్రుఁడేకాక ప్రజలెల్లరు విహ్వాలపడి తమోభ్రాంతులైరి. సౌమ్యనామమధరియించి యర్ధరాత్రమున నిద్దురలు మాని యెందరు గావలియున్నను నరకుగొనక మాయభూమి యడ్డువచ్చుటవలననాకళానిధి పూర్ణవైభవము గల్గి జనులకు ముదంబిడవలెననితాను సంపూర్ణకటాక్షములఁ బరపుచున్నను నడుమఁ జూపట్టినయవాంతరమునకు సూర్యుఁడుగూడ మిగులఁ బరితాపముఁ జెందియున్నాఁడుగదా!" ఇటులఁ బరికించిపరికించి యీవత్సరమునందలిచంద్రగ్రహణ

మునఁ జంద్రునికళలు గాన్పింపక పోవుట యకాలమృత్యువువలనఁ గర్మ వశంబున ననేకగండములఁ గడచి వచ్చినమానవులప్రాణంబులుహరి యింపఁబడుట యని యుపమించువారలు గోటులు గలరు. వీరల హ సియించుప్రబుద్ధులు సృష్టియందలిగ్రహంబుల స్వాభావిక గతులవలన వచ్చినది గాని వేరుగా దీగ్రహణ మని చెప్పుచున్నారు. ఈశాస్త్రజ్ఞ లేమి తెలుపుచున్నారో యేమి చూచి యున్నారో యించుక విచా రింతము.

పౌర్ణమినాఁడు నమవసనాఁడు దక్క మిగిలినదినంబులం దెన్న డును గ్రహణము దటస్థించుట లేదని మనయందఱకుఁ బడులలోఁ జి న్ననాటనుండియు దెలుపుచునే యున్నారు. కావున గ్రహణము తెలిసి కొనుటకుఁబూర్వము పూర్ణిమయు నమవసయు నన నెవ్వియో తెలిసి కొందము. తరువాత పూర్ణిమనాఁడే చంద్రగ్రహణము వచ్చుటకును నమవసయందుమాత్రమే సూర్యగ్రహణము గలుగుటకును నేమిహే తువుఁ దెలుపుచున్నారో కనుగొందము.

సూర్యుఁడు సహజముగ వేఁడియు వెలుంగును గలవాఁడుగాన నాకసము మేఘచ్ఛన్నము గాని ప్రతిదినమున నాతఁడు గన్పడుచుం డును. మఱియు సూర్యుఁడు మనకుఁ గాన్పించునటుల రేకువలె నుండక గోళాకారమున నొప్పుచున్నాఁడు. సూర్యుఁడు భూమికన్నఁ బెక్కు మడుంగులు పెద్ద యని గ్రహింపవలయును. చంద్రుఁడుగూడ గోళా కృతి గలిగియు భూమికన్నఁ బెక్కుమడుఁగులు చిన్నగ నుండునని యు సహజముగ కాంతియు వేఁడిమియు లేక సూర్యకిరణప్రసారమువ లనఁ గాంతిమంతుఁడై యున్నాఁ డనియు శాస్త్రజ్ఞులు చెప్పుచున్నా రు. సూర్యకిరణప్రసారము ననుసరించియే చంద్రుఁ డొకపరి పూర్ణ కాంతి గలవాఁడై వేఱొకప్పుడు పరిపూర్ణకాంతి లేక భిన్నాకృతులు

గలిగి చూపట్టుటయు నొకప్పు డాకసము మేఘచ్ఛన్నము కాకపోయి నను చంద్రుఁ డాకసమున నించుకయుఁ గాన్పింపకపోవుటయుఁ దటస్థించుచున్నవి. సంవత్సరమున కొకసారి భూమి సూర్యునిచుట్టుఁ దిరుగు ననియు చంద్రుఁడు నెలకొకసారి భూమిచుట్టుఁ దిరుగుననియు భూమి తనకుఁ దాను దినమున కొకసారి గిఱ్ఱునఁ దిరుగుచుండు ననియుఁ దెలిసికొనఁబడినవి. భూమి సూర్యునకుఁ జాలదూరమున నున్నదనియు భూమికిఁ జంద్రుఁడు చాలదగ్గఱ నున్నాఁడనియుఁ దెలియనగును. సూర్యునిఁ గేంద్రము చేసికొని యతనిచుట్టు భూమి పోవుచుండ నేర్పడినవిషమవృత్తరేఖగలభూకక్ష్యయు భూమినిఁ గేంద్రము చేసికొని దానిచుట్టుఁ జంద్రుఁడు పోవుచుండ నేర్పడినవిషమవృత్తరేఖ గలచంద్రకక్ష్యయు నొకదానినొకటి యించుక వ్రాలి యున్నటులను నారెండును సంపాతమగుస్థానములలో నొకటి రాహువనియు నింకొకటి కేతువనియుఁ దెలుపఁబడుచున్న వనియు గ్రహింపనగును.

సూర్యునిచుట్టు భూమియు భూమిచుట్టుఁ జంద్రుఁడును దిరుగుచుండుటవలన నొకప్పుడు భూమి కొకప్రక్క సూర్యుఁడు రెండవప్రక్కఁ జంద్రుఁడు నుండుటయు మఱిపదునైదుదినములకు భూమికి సూర్యుఁ డున్నవైపుననే చంద్రుఁడుండుటయుఁ దటస్థించుచున్నవి. సూర్యునికిరణప్రసారము చంద్రునిపైఁ బడునపుడు చంద్రమండలమునందే యుపరిభాగము సూర్యునివైపున నుండునయ్యది కళావంతమై కాంతి గలిగి యుండును. తదితరభాగము కాంతివిహీనమై యుండును. కావున భూమికి సూర్యుఁడున్నవైపుననే చంద్రుఁడు నడుమగా నుండునపుడు కాంతిమంతమగుభాగము సూర్యునివైపునను కాంతివిహీన మగు నర్థభాగము భూమివైపునకు నుండుటవలనఁ జంద్రునికాంతి భూమి క

ప్పుడు గాన్పించదు. అట్లైన నారాత్రియందుఁ జంద్రుఁడు గ్రహణమునాఁటిచంద్రునివలె మొత్తిగలిగియైనఁ గాన్పించలేదేలయనిన రేయుంబవళ్లు గలుగుటకు భూమి తనచుట్టు దానుతిరుగుట కారణము గావున సూర్యునివైపు చంద్రుఁ డుండుదినమునఁ జంద్రుఁడు సూర్యునితో నుదయించి సూర్యునితో నస్తమించును. ఆనాఁడు సూర్యప్రభ వలనఁ బగలు చంద్రుఁడు గన్పడడు; రాత్రియం దధోభాగమున నుండుటవలన నప్పుడుగన్పడఁడు. అటులఁ జంద్రుఁడు సూర్యునివైపున నుండుటచేతఁ గన్పడనినాఁ డమవస యందురు.

అటులుగాక చంద్రుఁ డొకవైపునను సూర్యుఁ డొకవైపున నున్న యెడలఁ జంద్రునిలో సూర్యునివైపున నున్నభాగమే భూమికిఁ గన్పడుటవలనఁ గళావంత మగునర్ధచంద్రమండలోపరిభాగము భూమికిఁ గన్పడును. ఆదినమునఁ దూర్పున సూర్యుఁడుదయించునపుడు చంద్రుఁడు పడమట నస్తమించుటచేత సూర్యుఁడస్తమించునప్పటికిఁ జంద్రుఁ డుదయించును. ఆరేయెల్లఁ జంద్రుఁడు పూర్ణకాంతి గలిగి యుండును. అటుల సూర్యచంద్రులనడుమ భూమి యుండుటచేతఁ బూర్ణచంద్రుఁడు గాన్పించునాదినము పూర్ణిమయందురు.

ప్రతిపగటియందును సూర్యుఁడు పూర్ణముగాఁ గాన్పింపవలసి యుండఁగా నమవసనాఁడు చంద్రుఁడు భూమికి సూర్యునకు నడుమ నుండునుగావునఁ గాంతిమంత మగుసూర్యబింబము కళావిహీనమై భూమివైపున నున్నయర్ధచంద్రమండలభాగమువలనఁ గప్పఁబడుటవలన సూర్యబింబము సమగ్రముగఁ గన్పడమి సూర్యగ్రహణము గలుగుచున్నది. చంద్రుఁడు భూమికి సూర్యునకు నడుమనున్నఁగాని యడ్డు రానేరఁడు. అడ్డువచ్చినఁగాని యమవసకలుగదు. అందువలన సూర్యగ్రహణ మమవసనాఁడు గలుగును. కాని ప్రతియమవసయం

దును గ్రహణము కలుగనటుల మనము చూచుచునే యున్నాము.

చంద్రుఁడు పూర్ణముగాఁ గన్పడుటకు భూమి సూర్యునకుఁ జంద్రునకు నడుమ నుండవలయునని తెలుపఁబడియె. అటులనుండిన సూర్యునివలనఁ గాంతిమంతముగఁ జేయఁబడినయర్ధచంద్రమండలము భూమివైపున నుండుటచేత నారాత్రి చంద్రుఁడు పూర్ణముగాఁ గాన్పింపవలయును. ఆదినము పౌర్ణమిగదా! పౌర్ణమినాఁడు సూర్యచంద్రులకు భూమి యడ్డువచ్చుటచేత సూర్యకాంతివలనఁ గలిగెడుభూచ్ఛాయ చంద్రునిపైఁ బడుటవలన సూర్యకిరణప్రసారము లేనియంత వట్టుఁ జంద్రబింబము గానరాదు గావునఁ జంద్రగ్రహణము పౌర్ణమినాఁడు గలుగుచున్నది. కాని ప్రతిపౌర్ణమియందుఁ జంద్రగ్రహణము గలుగుట లేదని మనకెల్లరకుఁ దెలిసియే యున్నది.

ప్రతిపౌర్ణమియందు నమవసయందుఁ జంద్రగ్రహణము సూర్యగ్రహణము నేల కలుగకుండవలెనో యోచింతము. పైనఁ దెలుపఁబడినభూకక్ష్యయుఁ జంద్రకక్ష్యయు నొకదాని కొకటి వ్రాలి యుండకున్న యెడలఁ బ్రతిదర్శ (పూర్ణిమ లేక యమవస) యందును సూర్యమధ్యభాగము చంద్రమధ్యభాగము భూమధ్యభాగము నొక్కసమరేఖయందే యుండును. అటులుండినఁ దప్పక ప్రతిపౌర్ణమినాఁడును జంద్రునకు భూమి యడ్డువచ్చుటయుఁ బ్రతియమవసనాఁడు సూర్యునకుఁ జంద్రుఁ డడ్డువచ్చుటయుఁ దటస్థించి యుండును. కాని భూకక్ష్యయుఁ జంద్రకక్ష్యయు వ్రాలియుండుటవలన భిన్నగతులు గలిగియుండుచు చంద్రమధ్యభాగము భూమధ్యభాగము ప్రతిదర్శయందు సూర్యమధ్యభాగముతో సమరేఖగా నేర్పడుటలేదు. అందువలనఁ బ్రతిపౌర్ణమియందుఁ జంద్రునకు భూమి యడ్డువచ్చుట లేదు. ప్రతియమవసయందును సూర్యునకుఁ జంద్రుఁ డడ్డము వచ్చుట లేదు. అటు లడ్డువచ్చినఁ గాని

గ్రహణము గలుగదు. ఎంతవఱ కడ్డువచ్చిన నంతవఱకు గ్రహణము గలుగును. సమగ్రముగా నడ్డువచ్చినఁ బూర్ణగ్రహణము గలుగును. మఱియు సూర్యచంద్రమండలము లన్యోన్య మొక్కొక్కపుడు సమీపముగను నొక్కపుడు దూరముగ నుండుటచేత వివిధము లగుసూర్యచంద్రగ్రహణములు గలుగుచున్నవి.

ఈగ్రహణములవిషయమై సమగ్రముగఁ దెలియవలయు ననిన ఖగోళముంగూర్చియు గ్రహగతులఁగూర్చియు ననేకవిషయములు బాగుగఁ దెలిసియుండవలయును. గావునను చిత్రపటంబులు లేకుండఁ దెల్పినఁ జదువరులమనంబునకు గోచర మగుట కష్టము గావునను వానిని సంధానపరచుటకుఁ బత్రిక క్రొత్తది యగుటవలనను నీగడచిన మాసమునఁ జంద్రగ్రహణము గానవచ్చుటచేతను దానిని జూచిన వారలే విషయములఁ దెలిసికొనియుందురు. దానిని దెలియనివారికై యిచటఁ దెలిపి గ్రహణభేదంబులను దత్కారణంబులను నింకొక యెడఁ దెలియఁజేతుము గావున నిందు విశేషముగఁ దెలియఁజేయ లేదని చదువరులు దలంపకుందురుగాత.

ఇయ్యాషాఢంబునఁ బూర్ణిమనాఁటిరాత్రి యంతకుఁ బూర్వము గడచినరాత్రియందుంబలె గాక యాకసము నిర్మలమై మేఘచ్ఛన్నము గాక గ్రహణకాలమునఁ జంద్రుఁజూచువారల నాసమయమున నిద్దురమాని వేచికొనియుండునటులఁ జేసినది. అర్ధరాత్రి మగునప్పటికి గ్రహణంబు పట్టునని కొందఱు పట్టదని కొందఱు పట్టినను గొంచెము పట్టును గాని యంతయుఁ బట్టదని కొందఱు నీరీతిగా ననూమానములతోఁ గొట్టుకొనుచుండఁగా సూర్యునికాంతి చంద్రునిపైఁ బడకుండ నడ్డువచ్చుభూచ్ఛాయ భూమిపక్కనే పోవుచు నాకసముపైఁ బరుగిడి పరుగిడి చంద్రునిసమీపమున కరుగుడు నదివఱకువలెఁ

గాక ఛాయ ప్రక్కనుండుటచేతఁ జంద్రుఁ డతిశయిత కాంతియుతుఁడై కాన్పించెను. వెంటనే క్రమముగా స్వల్పఛాయాసమ్మిళిత మగునాతొలుతటిఛాయ చందురునిపైఁ బడ నాతని శ్వేతమాకృతి శ్వేతతరంబై యుండియుఁ బ్రక్కకుఁ గొంత్తగఁ జను దెంచితన్నావరింపనున్నట్టియుఁ గాంతిశూన్య మైనట్టియు భూచ్ఛాయ చెంత స్పష్టముగాఁగాన్పించెను. ఈభూచ్ఛాయ చంద్రునియందుఁ బ్రవేశింప నారంభమగునంత నదివఱకు వలె నస్పష్టముగాఁ దోపక చంద్రబింబమునఁ దొలుత నొకవక్రత గాన్పించి యది క్రమక్రమముగా వృద్ధిఁ జెంద నాచంద్రుని కాంతి యెల్లఁ దఱిగి తుదకు బింబమంతయుఁ గళారహితమై చూపట్టెనది. ఇందు స్పర్శ మెప్పుడు తగిలినదో మోక్ష మెప్పుడు ప్రారంభమైనదో తెలియక యెప్పుడప్పుడని చాలవఱకు జనులు మూఢులై తెలియనేరకుండిరి. చంద్రునియందుఁ దొలుత గ్రహణకాలమునందుఁ జూపట్టువక్రతయుఁ బౌర్ణమితరువాతఁ గలిగెడికళాహీనతయు నొకేరీతిగ నున్నవని యూహింపవలదు. రెండిఁటికిని జాలవ్యత్యాసము గలదు. బహుళపాడ్యమి విదియ మొదలగుదినములయందుఁ గత్తెరఁగై కొని చంద్రబింబమునందలియంచున సన్నముగ శకలము త్రుంచినటులఁ గనబడును. అయ్యది కాంతియుత మగునర్ధచంద్రమండలము భూమివైపునకు తిరుగునటు లుండక చంద్రగమనమువలన కళారహిత మగుచంద్రమండలభాగముకూడ భూమికి దృగ్గోచరమగుటవలన నటులఁ దటస్థించుచున్నది. ఇఁక గ్రహణకాలముననో చంద్రబింబమునందలియంచునఁ జుట్టుఁద్రుంచక ముక్కకొఱకఁబడినటులఁ జూపట్టును. ఈ రెండవదానికిఁ గారణము పైమూఁడుగోళములు విషమరేఖల యందుండక సమరేఖయం దుండుటవలన భూచ్ఛాయ చంద్రునిపైఁ బడుటయని తెలిసికొనవలసియున్నది. ఛాయవస్తువుకేతి

గనే యుండును గావునను భూచ్ఛాయవలనఁ జంద్రగ్రహణము గలుగును గావునను జంద్రగ్రహణమున మొత్త్రి గుండ్రముగా నుండును గావునను భూమి గుండ్రముగా నున్నదని యూహించుటకుఁ గారణమొకటి దెలుపఁబడుచున్నది. చంద్రుని మొదటి కాంతియందు గ్రహణకాలమునందలి తొలుతటిఛాయ మిగుల నల్లగఁ గన్పడినను జంద్రబింబమంతయు నాఛాయవలనఁ గప్పఁబడిన వెనుకఁ దిరిగి స్వల్పకాంతిగలయటులఁ దోఁచి. యా వెనుక నుండు బింబమునఁ దిరుగ గ్రహణము పట్టినటులఁ గన్పడి యప్పుడు మిగుల మాడినటులఁ దోఁచుబింబమై తరువాతఁ గ్రమముగా నెఱ్ఱని కాంతిగలిగి యావెనుకఁ గ్రమముగాఁ గళాయుతమై యెప్పటివలెఁ గాన్పించెను. ఆగ్రహణసమయమున మసలువారికిఁ జూచుచుండ నంధత్వము గలిగినటు లాయెను. తొలుత స్పష్టముగాఁ గాన్పించెడు వెన్నెలవెలుఁగు చెంగటఁ జీకటి యేర్పడినటులఁ దెలియవచ్చినను గ్రమక్రమముగా వెలుఁగు క్షీణించి దూరపుపదార్థము లస్ఫుటములై వెనువెంక నగోచరములై చెంగట నున్నవి గూడ నస్పష్టములై తుదకు వెన్నెలప్రక్క నున్న నీడనుండి భేదముగా గ్రహింపఁబడక సకలప్రపంచము నంధకారబంధుర మయ్యె. అమావసనాటి రాత్రియైన నంత చీఁకటిబాధ కన్పడదు. ఏలయన గ్రహణక్షణమువఱకు వెలుఁగనుభవించిన నేత్రము తత్క్షణమున వెలుఁగులేకుండఁ జేయఁబడుటవలనఁ దారతమ్యమువల్లనఁ జీఁకటిబాధ నెక్కుడుగ ననుభవించెను. కష్టములు గలవారికిఁ గష్టములు వచ్చిన యప్పుడు దోఁచుబాధకన్న సౌఖ్యములనడుమ వచ్చుచిన్నకష్టము గూడ దురంతమగుచింతఁ గొలుపుట సహజముగదా! అందునుఁ గువలయానందకరు లగువారలకు వచ్చుకష్టము ప్రజలకెల్ల విషాదకరమైనది గదా!

# జలోత్ప్రపాతము.

మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రమున నీ రెక్కించి పూరించి చం
డభమార్గంబున కెత్తి నిక్కి వడి నుద్దాడించి సింజింప నా
రభటి న్నీరము లోనఁ బెల్లెగసి నక్రగ్రాహపాఠీనముల్
నభమం దాడెడుమీనకర్కటముల న్బట్టెన్ సురల్ మ్రాన్పడన్.

జలాపాతంబుఁ దెలిపిన వెనుక జలోత్ప్రపాతముఁ దెలుపుట పునరుక్తిదోషమున కొడిగట్టుటయని జలాపాతంబు వీక్షించిన వెనుక జలోత్ప్రపాతముఁ గనుఁగొనువారికిఁ దోపవచ్చును. నిజముగ భాగీరథీప్రవాహమున నవగాహనమొనర్చియుండలి రసంబులు దనివారఁ గ్రోలువారికిఁ దోత్తోడ నన్యస్రోతస్సునందుఁ బాదప్రక్షాళనమొనర్చి యాచమనంబు సేయఁదలఁచుట యెట్టిదట్టిద యగుఁ బూర్వవ్యాసమునకుఁ దఱువాత నీప్రస్తుతవ్యాసన్యాసంబుఁ జూడవలసివచ్చుట. కాని జలాపాతము జలోత్ప్రపాతముఁగూడ జలగమనవిశేషంబువలననే యానందదాయకంబు లగుటవలనఁ జాలవఱకు రెండింటియందు సామ్యము లున్నటులఁ గన్పడుచుండును. అందువలన వానిఁగూర్చి వ్రాయఁబడు వ్యాసములందు వర్ణనలుగూడ సామ్యము గలిగియుండినటులఁ దోఁచినను సాదృశ్యముగలయటులఁ దోఁచినతావులందెల్లఁ బునరుక్తిదోషముగ గ్రహింపవలనుపడదు. పారదము పాత్రలనుండి ధారగ జారి పాతంబు నందునపుడు విస్పష్టమగునటుల ప్రవాపాతంబు వెన్వెంట ద్రవోత్ప్రపాత ముత్పన్నమగుట సహజము గనుక జలాపాతము వీక్షించినవారు జలోత్ప్రపాతమునకై యెదురుచూచుచుందురు. కావున జలోత్ప్రపాతపరిణామవిశేషంబులఁ గొన్నింటిఁ

తెలిపెదము. వానిఁ దిలకించువారు జలోత్ప్రపాతంబునుంబలె నానందమున మిన్నందెదరుగాత!

జలాపాతంబున నీరు పైనుండి క్రిందకుఁ బతనంబునొందుచో నధోగమనశక్తి భూమ్యాకర్షణంబున క్షణక్షణాభివృద్ధిగాంచి జలంబులు పతనంబునొంది ధరణిచే నడ్డగింపఁబడిన వెనుకఁ బృథ్విపైఁ బ్రవాహగమనరూపంబుఁ జెందును. అటులఁ బ్రవాహరూపంబునొందుటకుఁ బూర్వము పతితమగు జలసముచ్ఛయము బిందుసందోహములుగఁ బైకెగయుచుఁ దిరుగఁ గ్రిందఁబడుచు లేచుచు మఱలఁ బడుచుఁ గందుకగతుల ననుకరించును. "నయాగరా" నదీపాతమున జలము క్రిందకుఁ బడినవెంటనే పైకెగిరి యెగిరి పడక నేలపైఁ బ్రవహింపదు గదా! జలాపాతమున జల మున్నతప్రదేశమునుండి యధఃపాతంబు నొందును. జలోత్ప్రపాతమునం దన్ననో జల మధఃప్రదేశమునుండి దివి కెగసి యచట నొకయాధారంబుపై నిలువక తనయుద్గమనశక్తి భూమ్యాకర్షణశక్తివలనఁ గ్రమక్రమముగా క్షయమునొందఁ దాత్కాలికస్వస్థతఁ గాంచి క్రమంబున నధోభాగంబునకుఁ దిరుగఁ బతనంబు నొందును. కావున జలాపాతంబు గలచోట జలోత్ప్రపాతము గానవగును. జలోత్ప్రపాతము గలచోట జలాపాతంబు గానవచ్చు. ఎద్ది ప్రధానముగఁ గాన్పించిన నద్దాని పేరిట నాజలగమనము తెలుపఁబడుచుండును.

ఆపంబు జలకణంబులయందలి యణువులసముచ్ఛయమనియు నం దాయణువు లొకదానితో నొకటి విడదీయ నలవికాని శ్లిష్టతగలుగునటుల ఘనీభవింపలేదనియు నందువలన నణువులెల్ల భూమివలన నాకర్షింపఁబడునుగాన నయ్యవి యెద్దియైనఁ బదార్థమడ్డువచ్చువఱకు భూగోళమధ్యము గమ్యస్థానముగాఁ జూచికొని పఱుగిడుచుండుననియు నంత

దనుక వానికి సుస్థిరత గలుగనేరదనియు శాస్త్రజ్ఞులు వచియించుచున్నారు. ఆవచనంబులకుఁ దార్కాణముగ జలం బున్నతియందున్నప్పుడెల్లఁ బ్రోవుగా నిలువక వెల్లివిఱిసి పరదినటుల నెద్దియేని యాధారముపైఁ బ్రవహించుచుండును.

కావున జలాపాతము భౌతికశక్తులయానుకూల్యమునఁ బ్రవర్తించునది. జలోత్ప్రిపాతమో సాధారణభౌతికశక్తులకు విరుద్ధమగు గమనము గలదిగాఁ గానుపించును. కావునే శారదాపప్రసాదము లేనివానియసందర్భకవితాధోరణివలె దానిగమనము బలాత్కృతమని తెలియవచ్చుచున్నది. అది జలోద్గమనముయొక్క పరిణామమే కాని వేరుకాదని గ్రహియింపనగును. జలోద్గమనమనఁగా జలసముచ్చయమున నొకభాగము మిగ్గిలినజలముతో సంబంధము గలిగియుండి కాని కలుగకుండి కాని యామిగిలినభాగముకన్న నున్నతస్థానమునకుఁ బోవుట. ఈజలోద్గమనము పశుపక్ష్యాదులు శిరములు వంగియుండ ముఖంబు లాశిరంబులయధోభాగమున నున్నను సలిలంబులు గ్రోలునపుడు జలంబు జలస్థానమునుండి గళంబున కెగయుటయందునుఁ గాననగును. వీనికార్యకారణముల నింకొకయెడ విచారింపనగును. ఇచట జలంబు లేయేయెడలఁ బై కెగసి వింతగఁ జూపట్టి జలోత్పతనంబు లనఁజెల్లు వాని నుదాహరించి బలాత్కారంబున బయలువెడలునటులఁ దోఁపక స్వతస్సిద్ధముగ జలము భువి నుండి దివి కుద్గమించునటులఁ గనుపట్టు విశేషములఁ దెలిపి యీవ్యాసము ముగింతము.

జలోత్ప్రిపాతములఁ గల్గించుటయందుఁ జతుష్పాత్తులకుఁ గూడ మిగుల నభిలాషము గలదనుటకు గజరాజంబులపూత్కారంబులు తార్కాణము. ఏనుఁగులకు సృష్టియందుఁ దుండంబులఁ గల్పించుటయు, వానికి జలోత్ప్రిపాతములఁ గల్గించునిచ్ఛ గలిగించుటయుఁ జూ

డమన కాజలోద్గమనవిలాసంబులఁ జూపుటయందే పరమాత్మవినిశ్చయమని యూహింపఁదగియున్నది. జలంబులఁ గ్రోలునపుడు తుండాగ్రమున గ్రహియించిననీటి నాకరుణున్నటులే యుండి పైకెగఁజిమ్మినఁ జల్లుట చూపరు కేరి కానందముఁ గలిగింపదు? గజంబులు సరోవరంబులందును నదులందును మునిఁగి జలంబులం గ్రహించి తుండాగ్రములనుండి ఫూత్కారమున నీరు పైకిఁ జిమ్మినపుడు జలంబులు నదినుండి గజశరీరములఁ బ్రవేశించి దివి కుద్గమించినటులఁ గనుపడుట మిగుల నానందజనకము. ఏనుఁగు మిగులశక్తిగలజంతు వగుటవలనఁ జాలయెత్తున కెగిరిపడునటుల నీరు విడువఁగలదు. ఈవ్యాసాదిని వ్రాయఁబడినపద్యముఁ గాంచినచో నీవిషయమునఁ బోతనార్యునియభిప్రాయము దేటపడఁగలదు. జలోత్ప్రపాతములఁ గల్పించుటయందు బాలురకుఁ గూడ మిగులనాసక్తి గలదు. శుండాలములకువలె శక్తి లేకపోవుగాక, తుండము లేకపోవుగాక పుక్కిటనిండ నీరు వట్టి ముఖమెత్తి యాకసమున ధారగా వ్రాలిపడునట్లు నీరు విడుచుటకు దంతధావనసమయమునఁ జిన్నిబాలురకుఁ గలయుత్సాహము నిరుపమానము గదా. ముంగిళ్లు సమ్మార్జనముచేయఁబడినవెనుకఁ బాత్రలతో నీళ్లు చల్లఁబడినపుడు ఝల్లుఝల్లుమనుధ్వనితో జలం బుత్పతనంబునొంది క్రిందకుఁ బడుటసహితము మార్గస్థుల నిలిపి తెప్పలువాల్పక చూచునట్లు చేయుననుట యతిశయోక్తి గాదు. అటుల నీరు జల్లుచు నాహ్లాదకరంబగుధ్వనియందభిరుచి (?) యాసక్తిచేఁ దనయంతరంగంబెల్లఁ దన్మయతనొంద నొకకన్యకాతిలకంబు తన్నొకకుమారపండితుఁ డొకయంశంబు నడుగ దానికిఁ బ్రత్యుత్తరముగ నీదిగువశ్లోకముఁ జదివెనఁట.

శ్లో. విపశ్చితా ! మపశ్చిమే వివాదకేళిని శ్చలే।

సపత్నజిత్యయత్నలబ్ధరత్నఖేటదీక్షితే।
బృహస్పతిః క్వజల్పతు ప్రసర్పతు క్వసర్పరా!
షణ్ముఖ శ్చషణ్ముఖ శ్చతుర్ముఖ శ్చ దుర్ముఖః॥

ఇందలిశబ్దసౌష్ఠవ మానీటిధ్వని ననుకరించుననుట నిస్సందేహము. వృక్షలతాదులకు జలంబులు ధారగాఁబోసినను బిందెలతోఁ గుమ్మరించినను వేళ్ళు బయల్పడుననియు మొక్క లూడిపోవునయు భయంబునఁ జిన్నిచిన్నిరంధ్రములు గలపాత్రలవెంబడి నీరుచల్లఁబడి నటులఁ బడులీలఁ గాంతారంబులయందుఁ గాంతామతల్లులు వృక్షాసేచనికంబు సేయుచుండ నీరు సన్ననిధారలు గలిగి యుప్పరంబునకు వాలుగా నెగసి క్రిందకు బిందుబిందువులై వెల్లముత్యాంబులవలెఁ బడుచుండుట హృదయాహ్లాదసంధానకరంబని చూడనివారికిఁ దెల్పవలెఁ గాని చూచినవారి కెఱింగింపవలెనే? శ్రీకృష్ణజయంతినాఁడు శిక్యోత్సవంబు నీక్షింపఁబోవువారు సభక్తికంబుగ స్వామిని దర్శించినవెనుక గన్నులపండువుగఁ గన్గొనియెడివిశేష మేది? గొల్లవాఁ డుట్టినందికొనయత్నించుచో నుద్యమభంగంబు గలిగించి పునఃపునఃప్రయత్నములందుఁ దిరుగఁదిరుగ విఘ్నంబుఁ గావించుటయందు సహకారియై చిమ్మనగొట్టములనుండి యుట్టిఁగొట్ట నెగుడువానివై నీరు విడువఁబడినవుడు చూపట్టునది జలోత్పత్రిపాతంబు గాదా? పత్తనంబులవీధులయందలిపాంసుజాలము లణఁగియుండుటకును వాయుప్రచారంబు చల్లఁదనమువహించుటకును జలసేచనమొనర్చుటకు జలముమోచికొనిపోవుబండ్లయడుగుభాగములయం దుండుగొట్టములరంధ్రములనుండి నీ రుద్గమించి దలక్రిందుగాఁ జూపట్టుముత్యములతోరణములో యన స్రవాలినధారలు గలిగి క్రిందకుఁ బడుటసహితము చాలరమణీయముగ నుండును. " హోళీ " పండుగులయందు " మార్వాళు " లును " మొహ

తం" పండుగులయందుఁ "దురుష్కులు" ను "కామదహనోత్సవ"
మునందుఁ గొందరు "ద్రవిడకర్ణాటమహారాష్ట్రదేశస్థులును" వివా
హములయం దచ్చటచ్చట మనయాంధ్రులును శుభకార్యచిహ్నముగ
వసంతంబులాడునపుడు తమరసికత యెల్ల బయల్పడఁ జిమ్మనగొట్టం
బులతోఁ బ్రత్యక్షంబుగను బ్రచ్ఛన్నంబుగను రంగునీరు చిమ్మునపు డె
టనుండి జలముద్గమించుచున్నదో యేస్థానంబునఁ బడుచున్నదో
యేమియు నెఱుకపడక యొకగుంపునుండి యొకగుంపునకు దీర్ఘంబు
లేని "గా" కారంబుగా ధారలు గన్పడుట వింతగొలిపి బాలకులకు
యువకులకు నపరిమితానందముం గూర్చును. చిత్రవస్తుప్రదర్శనశాల
లచుట్టు ప్రక్కలనుండునారామములనడుమ నడుమ చమత్కారము
నకు నుంపఁబడిన శిలామయలోహమయవిగ్రహంబులముఖనాళంబుల
నుండి కింజల్కములవలె నుద్గమించి పూలరేకులవలె విడి వెనుకకుఁబా
యలై ప్రవాలునటులఁ బైకెగసిపడుజలధారలు మిగుల రామణీయకము
గా నుండును ఆనాళాగ్రములు సన్నముగ నుండుటవలనఁ బైకి లేచె
డిధారలయందలిజలబిందువులు చిచ్చుబుడ్లనుండి బారులుతీర్చినట్లుగ
విడిపోయి పైకెగసిపడునగ్నిశకలంబుల ననుకంచును. పత్తనంబుల
యందలియున్నతంబులగుసౌధరాజంబులు గ్రహచారంబున జ్యోతు
లంటుకొనునపుడు పూర్ణముగఁ బరశురామప్రీతిగాకుండ నయ్యగ్ని
హోత్రు నుపశమింపఁజేయుటకై యంత్రసాహాయ్యమున జలంబు ఘ
నంబులగునిడుదగొట్టములనుండి సౌధాగ్రములపై విడువఁబడినపు డు
రుములసామ్యమును వహించుధ్వని గలిగి యానీరు కుంభధారగా
నుప్పరంబున కెగసి కొంతదూరము చనినవెనుకఁ బాయలై క్రమం
బున సన్ననిధారలై యాపిదప ముత్యములసరములవలెబిందుబిందువను

సరణంబు గలిగి క్రమక్రమముగ నన్నిధారలనుండియు విఱిగిపడెడు బిందువులెల్ల కణంబులక్రింద విడిపోయి యాకణంబులు జలశకలంబులై శకలంబులు శీకరంబులై యందలిలవంబు లొకవింతమబ్బు గ్రమ్మినటుల దోఁపఁజేయుచు నంతరాళమున వ్యాపింప సౌధంబున నుత్పన్నమైన యాగ్నేయాస్త్రమునకు నియ్యది వారుణాస్త్రమనుటకుఁ దగియుండి సౌధమునకుఁ జుట్టుప్రక్కల నుండువీథులందెల్ల జలశీకరసేచనంబు మహిమంబున నకాలవర్షంబు సంపాదింప నేలయెల్లఁ జల్లదనము వహించుటఁ జక్షురింద్రియమునకు వింతయగుసంతసముఁ గూర్చి మనుజుల నానందపరవశుల నొనర్చును.

రత్నాకరునంగణంబు వీక్షింప సముద్రతీరగ్రామములయం దిసుకతిన్నెలమీఁదకుఁ బ్రియజనసహితంబుగా సరసు లరుగుతఱి నెన్నిసారులు వీక్షించినను విసువు గలిగింపక క్రొత్తక్రొత్తగ వింతలు గొలుపుచు నాసముద్రుఁడు దనరత్నాకరత చూపుటకుఁ దెలియుకొఱకుఁ దనప్రాంగణంబునకు వాయుశూర్పములతోఁ గొనివచ్చి తనయొద్దనున్నముత్తియముల రకరకంబులుగాఁ బ్రోవులుపెట్టి యాముత్తియములందు మాయ లేదని తెలుపఁదలఁచి సతతము క్రిందునుండి పైకిఁ గలియఁదీయుచున్నటులఁ దోపఁజేయునుత్తుంగకల్లోలంబులయందలితరంగఫేనంబులు జలోజ్జృంభణపరిణామవిశేషంబులు కావె? కొన్నికొన్నిసలలితసలిలధారానిరంతరంబు లగుగిరివరంబులు సముద్రతరంగసంహతిచే మిగుల రామణీయకములై యుండునట్టితావుల కరిగిన నాధారలజలాపాతచమత్కారమును నాతరంగంబులజలోత్ప్రపాతవిలాసంబులును నేకకాలమున వేర్వేరఁ జూచినయెడ. జలాపాతమున జలోత్ప్రపాతము గల్గుటయు జలోత్ప్రపాతమున జలాపాతము గల్గుటయు వీక్షింపనగును.

వేరొక మాదిరి జలోత్పాతములు మిగుల నాశ్చర్యకరములై సౌఖ్యదాయకము లగుచున్నవి. గిరులపైనుండి జాఱిపడు జలధారలు నదులఁ గల్పించునటుల నేలపైనుండి పైకి జలధార లెగసి క్రిందఁబడి ప్రవాహంబులై నదులవలె నిరంతరజలగతులు గలిగి యుండుతావులు మామిత్రులుసహితము కొందఱు కన్నులార వీక్షించియున్నారు. నేలపై నెచట వీనియందు స్వాదుజలంబులు గలధారలు దొలుత నుద్గమించు నచ్చోట లోహమయంబు లగుగొట్టములు భూమిలోనికి దింపుదురఁట. ఇయ్యవి భూజలాశయంబు (Artesian wells) లని తెలుపఁబడుచున్నవి. ఈభూజలోద్గమనధారలయందుఁ గొన్ని సర్వకాలములయందుఁ జూపట్టును. ఇయ్యవి పృథ్విపై నెల్లచోటుల గానరావు. నూతులయందలి యూటలు జలలు నీతరగతిలోనివే, కాని యవి భూమియుపరిభాగమునకు నెగయనేరవు. పరిశీలింపఁగా వీనివలనఁ బ్రయోజనము గాన్పించును గాన నీనిరంతరస్వాదుజలప్రవాహోద్గమనధారలున్నతావు లెచ్చటనుండు నున్నతావులఁ దెలియు టెటులు. వీనితత్వమెట్టిదని యోజింపవలసియున్నది. ఆంధ్రమహాభారతమున నీభూజలప్రశంస యించుక చేయఁబడియే యున్నది.

"భీష్ముఁడు శరతల్పగతుఁడై యునికిఁ జేసి తేజోమయాస్త్రవిన్యస్తవిధిసముత్థితంబైనభూజలమొకఁడు దక్క నన్యసలిలంబు సేవింప ననుచితంబనుటయు నాతనితృష్ణాభరంబుడుప నర్జునుండు దక్క రాజన్యు లెవరును నసమర్థు లగుట వెఱఁగుపడి చూచుచుండ భీష్మునియానతి వడసి కవ్వడి యతనికిం బ్రదక్షిణంబు సేసి తేజోమయంబైన మార్గణంబు పర్జన్యమంత్రాభిమంత్రితంబు గావించి మహీతలంబు గాడనేసిన భాసురచ్ఛాయం బగుతోయంబు ధారారూపంబున దివ్యరసగంధోపేతంబై యెగసె" నని యందుఁ గానవచ్చుచున్నది.

తేజోమయంబైనమార్గణం బనుటంజేసి సూక్ష్మదర్శనీప్రముఖసులోచనసాహాయ్యమున భూగతజలప్రవాహము లెచట నుండు నాసమీపమున నున్న మన్నుఁ బరిశీలించి యీజలంబులయునికి దెలియఁదగుననియు మార్గణంబున మహీతలంబు గాడ నేయుట యన నానాజలప్రవాహనాళములనుండి భూమ్యుపరిభాగమునకు గాడిసేయుట యావశ్యకమనియు భూజలాపేక్షగలవారికిఁ దెలియఁజేయును. మనపాశ్చాత్యశాస్త్రజ్ఞులవలనఁ దెలిసినవారీకాలమున భూజలంబుల భూమిపైకిఁ దెచ్చుమార్గము నిదియ. కాని జలంబులు పైకి నిరంతరముగ రావలయుననుతలంపుగలవారై యిప్పటివారు గాడిపడినచోటమన్ను నీటను నాని విరిగి పడి మార్గంబుఁ గప్పివేయునని యటుల నామార్గము గప్పఁబడకుండ లోహమయనాళంబుల నాగాడులయందు దింపుదురు. ఈగొట్టములచుట్టుకొలత భూగతప్రవాహములననుసరించిన స్థూలతగలవిగాఁ జేయఁబడును. ఈసందర్భమునఁ దెలియవలసినవిషయముల రెంటిమూడింటి సూక్ష్మముగాఁ దెలిపెదము. మనదేహంబులందు రక్తము నిరంతరము ప్రవహించునాళంబు లనేకంబు లున్నయటుల భూకాంతదేహంబునందు నిరంతరముగఁ బ్రవహించుజలంబులుగలనాళంబులు గలవనియు మనరక్తనాళంబులందుఁ గొన్ని పరిశుభ్రరక్తప్రవాహము గలవియు మరికొన్ని యశుభ్రరక్తప్రవాహములు గలవియు నగునటులే భూగతజలనాళంబులందుఁగూడ ద్వివిధము లగు నాళములు గలవనియు నయ్యవి స్వాదుజలనాళంబు లనియు క్షారజలనాళము లనియుఁ దెలుపఁబడుచున్నవనియు నూహింపనగును. ఇందుఁ దొలుతటివి ‘దివ్యరసగంధోపేతంబు’ లై యుండును. భూమిని గాడ నేయునపుడే నాళంబు ఛేదింపఁబడిననానాళమునందలిజలము బయలుపడును. వీనికిఁ బ్రత్యక్షోదాహరణములు, సాధారణముగ మన-

చూ చెడిపంచినీటిసూతులయు నుప్పునీటిసూతులయుజలప్రవాహము లని యుండుటకుఁ దెలిసియే యున్నది. అయ్యవి ధరణ్యుపరిభాగమున కుద్గమింపమి వాని నంతవిశేషంబుగ జలోత్ప్రపాతము లని పరిగణించుట లేదు. కాని వానియందుఁ గూడ జలము స్వస్థానమునుండి యున్నతస్థానమునకుఁ బోవుచునేయుండును. ఇఁక భూజలాశయంబుల (Artesian wells) యందలిజలము లన్ననో స్వాదుజలంబులు గలిగి సాధారణకూపంబులయందువలెఁ గాక, నిరంతరానర్గళప్రవాహరమ్యంబులైనసాళంబులు ఛేదింపఁబడునప్పు డుద్భవంబులై పృథ్విపై కుద్గమించును. మనశరీరములందుఁ గంటకములు గుచ్చుకొనునపుడును సూచికలు గుచ్చఁబడినపుడును గలిగెడురంధ్రములనుండి రక్తము పైకివచ్చునటుల నీభూజలధారాప్రవాహంబు భూమిలోనికిఁ దింపఁబడినగొట్టములవెంబడి బయలువెడలును. కాని రక్తము గాలిసోకినమాత్రమున ఘనీభవించుస్వభావము గలదియు జల మట్టిస్వభావము లేనిదియుఁ గావున నీజలోద్గమనము రక్తధారలబహిర్గమనమునకన్న ననేకకోటిగుణంబులుగ వడి గలిగి పైకుబుకును. జలోద్గమనము భూమ్యాకర్షణమునకు విరుద్ధంబగుటవలన శక్తిప్రచోదితము గానినాడు పైకి వెడలుట యసంభవము. జలోజ్జృంభణమునఁ బ్రచోదనకారణము గానరానిచోటులం దెల్ల వాయుప్రచోదనము గలదని తెలియనగుచు. ఈభూజలంబులు చెఱకుపానకమువలెఁ దియ్యఁదనము గలిగి స్ఫటికమువలె నిర్మలములై పాతాళములోతు చూడవలెననికాని ప్రమాదవశంబునఁ గాని యీజలంబు లుత్పన్నమగుగొట్టములయందుఁబడినజీవకోటులఁ బాతాళమునకుఁ బోనీక సూర్యమండలము భేదించునటుల నవలకు గెంటునంతటివడి గలిగి భూమిపైఁ బ్రోత్థితంబైనవెను

కొంతదూరమువఱకుఁ బాయలుగాఁ జెదరనికాండము గలిగి పైకి

వెడలినకొలఁది ననంటిపత్రములు వెనుకకు వ్రాలిపోవునట్టుల పాయ లుపాయములై వెనుకకు వ్రాలిగొట్టములచుట్టుఁ బడునవుడు స్వల్పాఘాతము లేర్పడి మడుఁగులవలెఁ గాన్పింప నామడుఁగులయం దెల్లపుడా నీరు పడుటవలన సన్ననిమార్గములు గలిగి ప్రవాహరూపమునొందుచు నిరంతరముగఁ బోవఁ గ్రమక్రమమున విశాలతఁ గాంచి యర్ధక్రోశము చనునంతఁ బెద్దకాలువయై క్రోశము చనునప్పటికి నదీరూపము గాంచి ప్రవహించుట మిగుల రామణీయకమని చూచినవారెల్లఁ జెప్పుచునే యున్నారు. ఈగొట్టము లెంతసూక్ష్మత గలిగినధార లంత యున్నతి కుద్గమించును; సూక్ష్మతమంబులైనధార లంతతీక్ష్ణము నందును; అవి యెంతస్థూలముగనున్న నంతతక్కువయెత్తున కెగిరిపడును. స్థూలతమంబులయినవానియగ్రములనుండి యతిశీఘ్రగమనము గలిగి జలంబు వెనుకకుఁ బొఱలిపోవును. ఈభూజలాశయములు బయలువడినచోట మరుభూము లనూపము లగుచున్నవి. ఈభూజంబులకలిమింజేసి వానిసమీపంబున నుర్వి సర్వసస్యాఢ్యయగుచుండుటవలన నచటినైఘంటికులు 'ఉర్వీతు సర్వసస్యాఢ్యా' యని పఠియించుచుందురు. గిరిసముద్భవంబు లగునదీరాజంబులు లేకపోవుటవలన దేవమాతృక లగుభూములు భూజలంబులవలన నదీమాతృక లగుచున్నవి. పంటలవలంతి పంటలవలంతి యగుట యీభూజలంబు లుండుసమీపభూముల నెప్పు డెవరు చూచినను వారప్పుడు తెలుపుచునే యున్నవారు. భూమశకటాధికారులు పొగబండ్లు నిలుచుస్థానములయందుఁ బలుతావుల నీభూజలంబులయునికి గ్రహించి యాబాష్పయంత్రములకుఁ దనాగ్రస్థులకుఁ గూడఁ బానీయస్థానముల నేర్పఱచి యున్నారు. మనయాంధ్రమండలమునందలికర్షకులును భూస్వాములును మహీనాధవులున్నుఁ దమతమపొలంబులయందు భూజలం బుద్భవిం-

యుటకుఁ బ్రయత్నము లొనర్చిన నదృష్టవశంబున నెచటనేనియు భూజలంబులు వొడమిన యెడల విశేషఫలంబు పొందఁగలరను విషయము జ్ఞప్తికిఁ దెచ్చుచున్నారము. ఈభూజలంబులు గలయూళ్లయందును సమీపగ్రామములయందును పానీయంబులు ప్రతియింట నవిచ్ఛిన్నముగ నుండుట కనుకూలముగ లోహనాళికా శ్రేణికల నేర్పఱుపవచ్చును. అట్టిప్రయత్నము లొనర్చుటకు విద్యావంతులు గుణాఢ్యులు నగుధనాఢ్యు లమితముగ సాహాయ్య మొసంగుట జూచుచుంటిమి. అందువలన వారికి సమీపవర్తులగుప్రజలుగూడ సౌఖ్యమునందుచుండుట విశదమయియున్నది. అట్టిప్రయత్నములు కొనసాగువరకుఁ దారుపట్టినపట్టు విడువక మనయాంధ్రప్రభువరేణ్యులు శ్రద్ధాళువులై యాంధ్రజనసౌఖ్యాభివృద్ధికిఁ గారణభూతు లగుదురుగాత! ఈభూజలవ్యాప్తి వంటిమఱియొకవిశేషము గ్రహియింపనగును. ఈప్రపంచమున ననేకపత్రికామండలంబులు విరాజిల్లుచున్నవి. వానిలో నీయాంధ్రసేవాపత్రికయు ఖాత్రియని యీపత్రికనుదుట లిఖియింపఁబడియే యున్నది. ఈపత్రికాధాత్రియందు వ్యాసనాళంబు లనేకములు సకలకలావిశారదమనోహరభావరసప్రవాహనిరంతరంబులై యొప్పుచున్నవి. వీని నెల్లఁ బైకి వచ్చునటులఁ జేసి యాంధ్రులయందు వ్యాపింపఁజేయుట యాంధ్రజనాభివృద్ధిఁ గోరుసమర్థులు సరసులు విద్యాభోజులు నగుప్రభువరేణ్యుల కధీనమై యున్నది. వారలును వితరణగుణవిభ్రాజితులగు నితరులును నాకార్యము నిర్వహింపఁబూనుకొనిన యెడల నాంధ్రభాష నేర్చినవారెల్ల నిందలికమనీయంబు లగునమృతవిశేషంబుల వలయునటులఁ గ్రోలుచు ననశ్వరసుఖంబు నందఁగలరని వినయపూర్వకముగాఁ దెలిపికొనుచున్నాము.